మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | గురువారం | 23.07.2026 | సంపుటి : 01 | సంచిక : 202 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | THURSDAY | 23.07.2026 | Volume : 01 | Issue : 202 | Pages : 12 | Cost : 2/-



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారిగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006


### ఓటరు జాబితాలో పేరు లేకపోతే
# ప్రభుత్వ పథకాలు రావు
## కొడంగల్‌లో 78 శాతం మాత్రమే ఎస్ఐఆర్‌లో నమోదు



హైదరాబాద్ :బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణపై బీఎల్‌ఏలతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు.ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారు : ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈక్రమంలో రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవట్లేదన్నారు. కొడంగల్‌లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తారని, వారి ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో 78 శాతం మంది సర్ ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. మిగిలిన 22 శాతం ఓట్లు నమోదు చేయించాలని అధికారులకు సూచించారు.'సర్‌లో కేవలం మైనార్టీల ఓట్లే తొలగిస్తున్నారనే ఒక అపోహ ఉంది. బీజేపీ, బీఆర్?ఎస్? వాళు కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు. ఎందుకంటే ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తరు, లెక్క గట్టి గంప గుత్తగా తీసి ఈ ఓట్లను బయట పడేసి రేవంత్ రెడ్డి సంగతి చెప్పొచ్చని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటై పేదల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. ఎందుకంటే ఇక్కడ బీజేపీ ఉన్నది లేదు, ఊడేది లేదు. బీజేపీ, బీఆర్?ఎస్? ఒక్కటై మనతో కొట్లాడలని వాళ్ల కుట్ర. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వాళ్లే బీజేపీకి ఓట్లు వేయించారు. వీటిన్నింటిని తిప్పి కొట్టాలంటే గ్రామంలో ఉన్న వారి వల్లనే అవుతుంది" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆధారాలు చూపి నమోదు చేసుకోండి : ఓటర్లతో బీఎల్‌ఏలు ఎస్ఐఆర్ తప్పకుండా నమోదు చేయించాలన్న సీఎం, ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని చెప్పారు. గతంతో పోలిస్తే సరైన వివరాలు లేకపోతే పక్కన పెడతారన్న ఆయన అనుమానాస్పదంగా ఉంటే సరైన ఆధారాలు చూపి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే వారి జాబితా ఇప్పుడే నిర్ణయం అవుతోందని, కొడంగల్ నియోజకవర్గంలో అర్హులైన వారి ఓట్లు తొలగించేందుకు వీల్లేదని తేల్చి చెప్పారు.

### రాహుల్‌గాంధీ, విపక్షనేతల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్
# చలో లోక్‌భవన్



హైదరాబాద్ : ఢిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు.ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివేశారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించడంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే మోహరించిన పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్లను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

### అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి
# తొలగిపోకూడదు



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐఆర్ ) కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో బుధవారం నందినగర్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆధ్వర్యంలోని కమిటీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కేటీఆర్‌కు వివరించింది. అనంతరం కమిటీకి ఆయన పలు కీలక సూచనలు చేశారు.
రాష్ట్రంలో లక్షల మంది ఓటర్ల పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో వారిలో చాలామందిని నోటీసులు జారీ చేసే విభాగంలో చేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాంటి ఓటర్లకు నోటీసులు అందిన వెంటనే పార్టీ శ్రేణులు వారికి అవసరమైన మార్గనిర్దేశం చేసి, అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదని, అదే సమయంలో డూప్లికేట్ లేదా అనర్హ ఓటర్లు జాబితాలో ఉండకుండా చూడాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆగస్టు 3వ తేదీ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో నిమగ్నం కావాలని సూచించారు.ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత అసలు పని ప్రారంభమవుతుందని పేర్కొన్న కేటీఆర్, జాబితాలో పేర్లు ఉన్నవారు, లేనివారిని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, అర్హులైన వారి పేర్ల నమోదు కోసం క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టినియోజకవర్గ ఇంచార్జీలు, సభ్యత్వ ఇంచార్జీలు, జనరల్ సెక్రటరీలు, కోఆర్డినేటర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉండేలా, అనర్హులు లేదా డూప్లికేట్ ఓటర్లు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ఆదేశించారు.

### విద్యార్థులు, రాహుల్‌కు మద్దతుగా ప్రతి రోజు నిరసనలు



సంగారెడ్డి, జులై 22:
మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి విమర్శించారు. బుధవారం సంగారెడ్డిలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ఢిల్లీలో నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ వేలాది మంది యువత ఆందోళన బాట పట్టారని చెప్పారు. ఆందోళనకు దిగిన వారిని దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ నివాసాన్ని ముట్టడిస్తే.. ఆయన్ని కూడా అరెస్ట్ చేశారని అన్నారు.


### దేశ వ్యవస్థ అక్రమాలకు అడ్డాగా మారింది- ఈ దశాబ్దంలో
# 152 పరీక్షల పత్రాలు లీక్

◆నీట్ అంశం, ప్రతిపక్షాల ఆందోళనలపై కాంగ్రెస్ ఎంపీ సమావేశం



ఢిల్లీ : ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరుగాంచిన మన దేశ విద్యా వ్యవస్థ, నేడు అక్రమాలకు నిలయంగా మారిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ ధ్వజమెత్తారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లాఠీఛార్జి చేయడం దారుణమన్నారు. అలాగే దశాబ్ద కాలంలో 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయని, 7.50 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎంత నష్టపోయినా, ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదని మండిపడ్డారు. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని, డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే యువత కోరుతోందని తెలిపారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. లాఠీఛార్జ్‌లో విద్యార్థులు గాయపడడం సహా వారి ఆక్రందనకు సంబంధించిన దృశ్యాలను మీడియాకు ప్రదర్శించారు."గత పదేళ్లలో 152 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు జరిగాయి, కానీ ఒక్కరికి కూడా శిక్ష పడలేదు. అంటే ఎవరో ఒకరు లేదా ఒక బృందం మన విద్యా వ్యవస్థను, అంటే దేశపు అత్యంత విలువైన ఆస్తిని నాశనం చేసి, మన విద్యార్థుల జీవితాలను దెబ్బతీశారు. మరి ప్రభుత్వం ఏం చేస్తోంది? శిక్షలు మాత్రం పడడంలేదు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే. అలాగే, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ మొత్తం వ్యవహారంపై ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలి. పరీక్షల విధానంలో మార్పులు తీసుకురావాలి. నిరసనలో జరిగిన గాయాల గురించి బాధపడటం లేదు, ఇంకా ఎన్ని దెబ్బలకైనా సిద్ధం. కానీ, విద్యార్థులకు జరుగుతున్న నష్టం విషయంలోనే బాధ కలుగుతోంది. అందుకే విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నాం. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తున్నారు, జలఫిరంగులు వాడుతున్నారు. ఆందోళన చేసేవాళ్లు, ఉగ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులు కాదు. విద్యార్థులంటే మన దేశ భవిష్యత్, మన ఆశలు."

### భోగాపురం ఎయిర్‌పోర్ట్
# ప్రారంభోత్సవానికి రండి



న్యూఢిల్లీ, జులై 22: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం.చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు.ప్రధానితో చంద్రబాబు భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. 'అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు.ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాలు పాటు జరిగిన సమావేశంలో ఏపీకి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.

### లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదు. దేశాన్ని దోచుకుంటుంటే
# చూస్తూ ఊరుకోం





వికారాబాద్, జులై 22:
అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడం లేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు.ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

### బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..
# రామచందర్ రావు అరెస్ట్



హైదరాబాద్, జులై 22 :
గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట నిన్న (మంగళవారం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవ న్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో హై టెన్షన్ నెలకొంది.ఇక, కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలను అడ్డుకునే క్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

# టీజీ రెడ్కో డీఈ ముత్యం వెంకటరమణ ఇంట్లో ఏసీబీ సోదాలు – అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైనే!

**హైదరాబాద్:** తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గత ఏడాది కాలంగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఏసీబీ, వరుస దాడుల చేస్తోంది. ఈ క్రమంలో భారీ మొత్తంలో అక్రమ సొత్తు వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పలువురు అధికారులపై నమోదైన అక్రమాస్తుల కేసులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఏసీబీ తనిఖీలు చేపట్టిన అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారుల అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇటీవల కాలంలో భారీగా అక్రమాస్తులు కూడబెట్టిన ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులపై దాడులు నిర్వహించి, కోట్లాది రూపాయల ఆస్తులను వెలికితీస్తూ వస్తోంది. ఇవాళ ఉదయం నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. భారీగా నగదు, అక్రమ



ఆస్తులను గుర్తించారు. పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు : డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాల్లో నగదు, డైమండ్స్, బంగారు, వెండి ఆభరణాలతో పాటు కమర్షియల్ బిల్డింగ్స్?, నాలుగు రెసిడెన్సియల్ ప్లాట్లను గుర్తించారు. వెంకటరమణ భార్య పేరిట రెసిడెన్సిషన్? అపార్టుమెంట్ నిర్మాణాలను గుర్తించారు. ఉదయం నుంచి మొత్తంగా 10 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. విలువైన ఫర్నీచర్, వస్తువులు : ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు జరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బ్యాంకు ఖాతాలు, భూపత్రాలపై ఆరాతీస్తున్నారు. డీఈ ఇంట్లో గుర్తించిన విలువైన ఫర్నీచర్, వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఇప్పటివరకు డీఈ వెంకటరమణకు చెందిన నివాసాల్లో చేసిన సోదాల్లో ప్లాట్లు, కమర్షియల్ బిల్డింగ్స్, అతని భార్య పేరిట చేస్తోన్న అపార్ట్‌మెంట్ నిర్మాణాల గుర్తించినట్లు డీఎస్పీ మాజిద్ అలీఖాన్ వెల్లడించారు. వందల కోట్ల ఆస్తులు? : డీఈ ముత్యం వెంకటరమణ నివాసాల్లో పెద్ద మొత్తంలో నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు, డైమండ్స్, విలువైన కార్లు, బ్యాంకు లాకర్?లో ఉన్న మొత్తాన్ని అధికారులు లెక్కిస్తున్నారు. బహిరంగ మార్కెట్?లో వందల కోట్ల రూపాయలు ఉండే అవకాశం ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సోదాలు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

# ఆస్పత్రి నుంచి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి డిశ్చార్జ్

**హైదరాబాద్, జులై 22:** ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్ కేసులో ఉదయ్ ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందిన ఉదయ్ (బుధవారం) డిశ్చార్జ్ అయ్యారు. ఉదయ్ పేరుతో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆయన కోలుకున్న తర్వాత వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేవేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఉదయ్ కృష్ణారెడ్డి ఆశ్రయించారు. ట్రైనీ ఐపీఎస్ క్వాష్ పిటిషన్‌పై సోమవారం(జులై 27) విచారణ చేపడతామని న్యాయస్థానం తెలిపిం ది. అప్పటి వరకు ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా.. అందుకు హైకోర్టు నిరాకరించిం ది.కాగా, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక



వేధింపులకు సంబంధించి అత్తాపూర్‌లో నమోదైన కేసును ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఉన్నతాధికారుల నిర్ణయంతో తదుపరి దర్యాప్తును షీటీమ్స్‌కు అప్పగించారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో జాతీయ పోలీస్ అకాడమీకి చేరుకున్న షీటీమ్స్ డీసీపీ.. మహిళా ట్రైనీ ఐపీఎస్ వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. పోలీసు అధికారుల సమక్షంలో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.

# అదుపుతప్పి మూడు వాహనాలను ఢీకొన్న వాటర్ ట్యాంకర్.. ఒకరి మృతి



**రంగారెడ్డి, జులై 22:** జిల్లాలోని నార్సింగి–పుప్పాలగూడ టోల్‌గేట్ వద్ద వాటర్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన ట్యాంకర్.. బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళున్న సుశీల్ కుమార్(28) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత అదుపు తప్పిన ట్యాంకర్ మరో కారు, స్కూటీని కూడా ఢీ కొట్టింది. దీంతో మొత్తం మూడు వాహనాలను వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ట్యాంకర్ డ్రైవర్ రంజిత్ సింహాను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అలాగే గాయపడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. సుశీల్ మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గాంధీభవన్ ముట్టడికి యత్నించిన బీజేపీ నేతలు

**హైదరాబాద్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో ధర్నా చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ గాంధీ భవన్ ముట్టడికి యత్నించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర కార్యాల యం నుంచి గాంధీ భవన్ భవన్ ముట్టడికి బయల్దేరిన కాషాయ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం సమీపంలో బారికేడ్లు వేసి బీజేపీ నేతలను నిలువరించారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాల యం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాషాయ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు కాషాయ శ్రేణులను అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మరోవైపు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు గాంధీ భవన్ వద్ద ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేశారు. లోక్ భవన్‌ను ముట్టడించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ప్రతిపక్ష నేతగా చర్చకు రమ్మంటే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. విదేశీ కుట్రలకు రాహుల్ గాంధీ వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నం : బీజేపీ నేతలు గాంధీభవన్ ముట్టడిని నిరసిస్తూ పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు బీజేపీ ఆఫీస్ ముట్టడికి యత్నంచడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం ఒకరిపైకి ఒకరు కర్రలు, రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో ఓ మహిళా కానిస్టేబుల్ కాలికి గాయమైంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నేతలను పోలీసులు అదుపులోకి ముట్టడులతో భారీగా ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. నాంపల్లి నుంచి ఎంజీబీఎస్? వెళ్లే మార్గంలో వాహనాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# కాంగ్రెస్ చలో లోక్‌భవన్ ఉద్రిక్తం పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్

**హైదరాబాద్:**దిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దిల్లీలో నిన్న రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో



ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివేశారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించ డంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే మోహరించి న పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్ల ను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇదే సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులను నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన నాయకులను పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తరువాత వీళ్లను పోలీసులు విడుదల చేశారు. "రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం, మహిళ అని చూడకుండా ప్రియాంక గాంధీని తోపులాటతో అరెస్టు చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యం మంటగలిసే విధంగా వ్యవహరించారు. మోదీ నీట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించ లేకపోయారు. ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయలేదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. పోలీసులతో రాజ్యాంగాన్ని నడుపుతామంటే భారతదేశంలో కుదరదు" – మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుడు కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి నిరసన : దిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిరసన తెలిపారు. కొడంగల్?లో తననివాసం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, కొడంగల్ ప్రజలు పాల్గొన్నారు. హనుమకొం డలో నిరసన : ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండలో చేపట్టిన నిరసనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

ఖమ్మంలో భారీ ర్యాలీ : రాహుల్‌గాంధీ శ్రేణుల భారీ ర్యాలీ చేపట్టారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. ర్యాలీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణలో అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం

**హైదరాబాద్, జులై 22 :**

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా వడ్ల కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న కొనుగోలు లక్ష్యానికి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సవరించిన వరి కొనుగోలు అంచనాను బియ్యం రూపంలో 43 లక్షల మెట్రిక్ టన్నులు గా నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణలో రైతులు పండించిన ధాన్యానికి మరింత మార్కెట్ భరోసా లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వాహనాల స్థాన నిర్ధారణ వ్యవస్థ



(అమలుపై కూడా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని అన్ని అర్హత గల వాహనాల్లో వీఎల్టీఎస్ వ్యవస్థను పూర్తిగా అమలు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉండటంతో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి.

# రేషన్‌దారులకు కేవైసీ కష్టాలు.

**వరంగల్:** రేషన్‌దుకాణాలలో లబ్ధిదారులు కేవైసీ చేసుకోవడానికి సాంకేతిక సమస్యలు అడ్డువస్తున్నాయి. ఇప్పటి వరకు కేవైసీ చేసుకొని వారు ఈనెల 31వతేదీలోగా చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అనేక మంది రేషన్ దుకాణాలకు వెళ్లి ఆధార్‌కార్డు నెంబర్ నమోదు చేస్తే అది ఓపెన్ కావడంలేదని చెబుతున్నారు. ఆధార్ కార్డుకు



సంబంధించిన వెబ్‌సైటులోనే సమస్య ఉంద ని అంటున్నారు. జిల్లా అంతటా ఇదే సమస్య ఉందని చెబుతున్నానరు. దీంతో కేవైసీ కోసం వచ్చిన వారు నిరాశతో వెనక్కి వెళ్లిపోయారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలకు కేవైసీ చేయడానికి వస్తే కావడంలేదని లబ్ధిదారులు తెలిపారు. ఇలా అయితే వారి పేరిట వచ్చే రేషన్ పోతుందా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 509 రేషన్ దుకాణాలలో వేలల్లో ఐదేళ్లలోపు పిల్లలుంటారు. వారి పరిస్థితి ఎంటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈవిషయంపై జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్యను వివరణ కోరగా ఆందోళన అవసరంలేదన్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఆ వయస్సు పిల్లలవి కేవైసీ కాకుంటే పోతాయని ఏవీ చెప్పలేదని స్పష్టం చేశారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్:**ట్రైనీ ఐపీఎస్‌ఉదయకృష్ణారెడ్డి పిటిషన్?పై విచా రణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసిం ది. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పి ంచాలంటూ పోలీసులను ఆదేశించింది. పిటిష నర్ ట్రైనీ ఐపీఎస్?గా ఉన్నారని అప్పటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా పోలీసులను ఆదేశించాలంటూ ఆయన తరఫు న్యాయవాది కోరినా హైకోర్టు అంగీకరించలేదు. తనపై నమోదైన కేసును కొట్టేయాలంటూ ఉదయకృష్ణారెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తప్పుడు ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారని ఆ కేసును కొట్టేవేయాలంటూ పిటిషన్‌లో కోరారు. మహిళా భద్రతా విభాగానికి కేసు పర్యవేక్షణ బాధ్యతలు : నేషనల్ పోలీస్



అకాడమీలో (ఎన్‌పీఏ) మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసు రోజుకో కీలక మలుపు తిరుగుతోంది. కేసు పర్యవేక్షణ బాధ్యతను ఉన్నతాధికారులు మహిళా భద్రతా విభాగానికి అప్పగించారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొన సాగనున్నట్టు సమాచారం. సోమవారం ఉదయం అప స్మారక స్థితిలో ఎస్సార్ నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన నిందితుడు ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృ ష్ణారెడ్డి ఆరోగ్యం కుద ుటపడినట్లు సమాచారం. బుధవారం ఆయన్ను హాస్పిటల్? నుంచి డిశ్ఛార్జి చేయనున్నట్టు తెలిసింది. మరోవైపు ఉదయ్?కృష్ణారెడ్డి పిటిషన్?పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. తనపై ఉదయ్ కృష్ణారెడ్డి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లుగా మహిళా ట్రైనీ ఐపీఎస్ చేసిన ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విధితమే. అనంతరం తన ఆత్మహత్యకు బాధితురాలితో పాటు నలుగురు వ్యక్తులు కారణమంటూ నిందితుడి పేరుతో ఉన్న సూసైడ్ నోట్‌ను పోలీసులు ఆయన ఎలాంటి విషపదార్థం తీసుకోలేదని మెడికల్ చెకప్?లో తేలడంతో కేసు మరో మలుపు తిరిగింది. నిందితుడు కోలుకున్నాక వివరాలు సేకరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేయనున్నారు.

# పక్కాగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: పెనుమూరు ఎస్ఐ శ్రీనివాసులు





**పెనుమూరు ( మన ప్రజావాణి ప్రతినిధి) జూలై 22** పెనుమూరు మండల పరిధిలో వాహనదారులు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా ఐఎస్ఐ (ISI) మార్కు ఉన్న హెల్మెట్ పెట్టుకోండి.కార్లలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ మరియు ప్రయాణీకులు అందరూ సీట్ బెల్ట్ ధరించాలి డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాణాలకే ప్రమాదం, కాబట్టి మద్యం తాగి వాహనం నడపకండి.డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ మాట్లాడటం లేదా మెసేజ్లు చేయడం పూర్తిగా ఆపేయండి..ట్రాఫిక్ నిబంధనలను పక్కాగా పాటించాలని పెనుమూరు ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలగే పెనుమూరులో ప్రతి బుధవారం కూరగాయల సంత కావడంతో బస్టాండ్ సమీప ప్రాంతంలో ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలుపుదల చేసి ట్రాఫిక్ ను తీవ్ర "అంతరాయం కల్పిస్తున్నారన్నారు. అలాగే తమ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని వాహనదారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం కన్పించడం లేదన్నారు. ఇకపై ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారిపై జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. పోలీసులు కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలని, హెచ్చరించారు అలాగే చట్టానికి విరుద్ధమైన పనులు లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు ఎవరైనా చేస్తే వారిపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఈ సి ఐ ఎల్ లో టాటా సియోరా ఎలక్ట్రికల్ వెహికల్ ను ఆవిష్కరించిన ఎమ్ ఎల్ ఏ




**మేడ్చల్ మల్కాజిరి జిల్లా జులై 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సియెరా. ఈవీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈసీఐఎల్‌లోని వీవీసీ ఆటో వరల్డ్ షోరూమ్‌లో నిర్వహించిన టాటా సియెరా. ఈవీ నూతన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహనాన్ని ఆవిష్కరించి, తొలి బుకింగ్‌లకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కు తోడ్పడే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం నేటి అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో టాటా మోటార్స్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వీవీసీ ఆటో వరల్డ్ ప్రతినిధులు, టాటా మోటార్స్ యాజమాన్యం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలోని అంబేడ్కర్ భవన నిర్మాణం ఎప్పుడు.

- మంతని లక్ష్మణ్.
- అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు.



ఈరోజు మంథనిలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంతని లక్ష్మణ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరములు మంథని నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రాతినిధ్యం వహించుతున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు మెజార్టీ పరంగా ఉన్న దళితులకు అంబేద్కర్ భవనం గాని స్టడీ సర్కిల్ గాని లేకపోవడం చూస్తుంటే మంథనిమండల మరియు నియోజకవర్గ దళిత ప్రజలపై చిన్నచూపు చూస్తున్నారని అన్నారు గతంలో అట్టహాసంగా అంబేద్కర్ భవనంకు ఒక కోటి రూపాయలు కేటాయించినట్లు గొప్పలు చెప్పిన మంత్రి రెండు సంవత్సరంల అయిన అక్కడ ఎలాంటి గా పనులు పురోగతి లేదని అన్నారు అలాగే దళితుడైన కాంట్రాక్టర్ పనిచేస్తే అతను చేసిన పనికి బిల్లు రాకుండా ఆపివేసి ఇబ్బందుల గురిచేసినారని ఆరోపించినారు ఇప్పటికైనా మంత్రి స్పందించి అంబేద్కర్ భవన నిర్మాణం చేయుటకు అధికారులను ఆదేశించి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో దళిత నాయకులు వేల్పుల గట్టయ్య నక్క శేఖర్లు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి, జూలై 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బోయినపల్లి వినోద్ కుమార్ పాత్ర ఎంతో కీలకమైందని కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి రాష్ట్ర సాధనలో విశేష సేవలందించారని తెలిపారు. కరీంనగర్ ఎంపీగా స్మార్ట్ సిటీ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేశారని, అలాగే పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. వినోద్ కుమార్ జన్మదిన సందర్భంగా బెజ్జంకి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలిగి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజగట్లపల్లి గ్రామంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ సహకారంతో స్మార్ట్ అంగన్‌వాడీ ప్రారంభోత్సవం.

**మన ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 22.** గాజగట్లపల్లి, మెదక్ జిల్లా గాజగట్లపల్లి గ్రామంలో ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ సహకారంతో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన స్మార్ట్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య, పరిశుభ్రమైన వాతావరణం మరియు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అంగన్‌వాడీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ ప్రతినిధి ఆసియా , సీడీపీఓ ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ స్టేట్ ప్రోగ్రామ్ లీడ్ శ్రీ నీరజ్ దుబే, ప్రాజెక్ట్ లీడ్ శ్రీ శివ శరణప్ప, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ గౌతమ్, బృంద సభ్యులు కావ్య, విక్రాంత్, విజయ, ప్రజ్ఞ, చాంద్‌బాషా పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ శ్రీ నాగభూషణం, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన సమావేశంలో చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర, పరిశుభ్రత, పోషకాహారం, నాణ్యమైన ప్రాథమిక విద్య, సమాజ భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. స్మార్ట్ అంగన్‌వాడీల ద్వారా గ్రామీణ చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు



అందరూ కలిసి పనిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ స్మార్ట్ అంగన్‌వాడీ అభివృద్ధి పనుల్లో భాగంగా నీటి లీకేజీ వల్ల దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరమ్మతులు, మరుగుదొడ్ల పునరుద్ధరణ, వాష్ ఏరియా అభివృద్ధి, స్మార్ట్ టీవీ ఏర్పాటు, బాలా (BALA) విద్యా



పెయింటింగ్స్, చిన్నారుల కోసం ఆట వస్తువులు, కుర్చీలు, ఇన్వర్టర్ మరియు బ్యాటరీ ఏర్పాటు వంటి పలు సౌకర్యాలను కల్పించారు. ఈ మార్పులతో అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు మరింత సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆకర్షణీయమైన మరియు అభ్యాసానికి అనుకూలమైన కేంద్రంగా రూపుదిద్దుకుంది. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ సహకారంతో విజయవంతంగా అమలు చేయడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని చోట్ల చేపట్టాలని గజ గట్ల పల్లి. గ్రామ. సర్పంచ్. నాగభూషణం. కోరారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం

- ప్రశ్నించే గొంతుకలను అణచొద్దు.
- నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ జరపాలి.
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.

**ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 22.** ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల



సమస్యలను వినాలే తప్ప, బలప్రయోగంతో నిరసనలను అణచివేయకూడదని సూచించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ నిర్వహించాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా జరిగిన ఘటనలపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పద్మా దేవేందర్‌రెడ్డి కోరారు.

# ధర్మారం--గొండగూడ సీసీ రోడ్డులో అక్రమాలా?

- AE, DEEలపై విచారణ జరిపించి అవసరమైతే సస్పెండ్ చేయాలి -- జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల విజ్ఞప్తి

**ప్రజావాణి -- జన్నారం / ఖానాపూర్ నియోజకవర్గం** జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా: ధర్మారం గ్రామం నుంచి గొండగూడ వరకు ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డులో తీవ్ర అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా వేయాల్సిన మట్టి (షోల్డర్) పనులు పూర్తి చేయకుండానే పనులు పూర్తయ్యాయని చూపించి బిల్లులు విడుదల చేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయకపోవడం వల్ల ద్విచక్రవాహనదారులు, పాదచారులు, ఇతర ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేయడం తీవ్రమైన అంశమని వారు పేర్కొన్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, గతంలో కూడా ఈ అంశంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మారం



గ్రామపంచాయతీ పరిధిలో రికార్డులను సమగ్రంగా పరిశీలించి, పనులకు సంబంధించిన అంచనాలు, కొలతల పుస్తకాలు (వీడీ రికార్డులు), బిల్లుల వివరాలను తనిఖీ చేసి ఏవైనా అక్రమాలు వెలుగులోకి వస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిపాలనలో సమయపాలన, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపిస్తూ, సంబంధిత అంశాలపై కూడా జిల్లా అధికారులు విచారణ జరపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్వయంగా ధర్మారం గ్రామాన్ని సందర్శించి సీసీ రోడ్డును పరిశీలించాలని, క్వాలిటీ కంట్రోల్ అధికారులతో సాంకేతిక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా మట్టి పనులు పూర్తి కాకముందే బిల్లులు విడుదల చేసినట్లు విచారణలో తేలితే బాధ్యులైన AE, DEE మరియు ఇతర సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చర్యలు కూడా చేపట్టాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు

# బీజేపీ ప్రభుత్వాన్ని యువతనే గద్దె దింపుతుంది

- రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నేతలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్.
- నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు.
- బీజేపీ వైఫల్యంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం.
- సిరిసిల్ల గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన.
- డీసీసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం.




**సిరిసిల్ల, ప్రజావాణి** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో ప్రధాని నివాసం ముందు శాంతియుతంగా నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, గ్రంధాలయం చైర్మన్ సత్యనారయణ గౌడ్, నియోజకవర్గం కో ఆర్డినేటర్ విచ్చేశారు. అది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ అసమర్థత కారణంగానే పేపర్ లీకేజీలు జరిగాయని, దీంతో లక్షలాది మంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని, ముక్కు నుండి రక్తం కారుతున్న పోలీసులు ఏడ్చుకుంటూ పోయారని




శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, యువతపై పోలీసులతో బలప్రయోగం చేయించడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. యువత పై లాఠీ ఛార్జ్ చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయాని హెచ్చరించారు. శాంతియుతంగా సాగుతున్న నిరసనను ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. వెంటనే కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధన్ ని తక్షణమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురువారం ,
జూలై 23, 2026
మన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ



# రోడ్డు సమస్యతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు





**కట్రీయాల్, రామాయంపేట మండలం:** కట్రీయాల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, వర్షం పడితే బురదగా మారడంతో వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు. గ్రామ ప్రజలు ప్రతిరోజూ మండల కేంద్రానికి, పాఠశాలలకు, ఆసుపత్రులకు వెళ్లేందుకు ఈ రహదారినే ఉపయోగిస్తున్నారు. అయితే రోడ్డు దెబ్బతినడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణీలు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజాప్రతినిధులు గ్రామాన్ని సందర్శించి హామీలు ఇస్తారని, తరువాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. రోడ్డు గుంతల కారణంగా వాహనాలు తరచూ చెడిపోతున్నాయని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కు తరలించేందుకు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని రైతులు తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని వాహనదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కట్రీయాల్ గ్రామ ప్రజలు వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన సీసీ లేదా బీటీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే గ్రామస్తులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు.

# మంథని పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు





**మంథని నియోజక వర్గ ప్రతినిధి, జూలై 22, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథనిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పట్టణ సుందరీకరణ లో భాగంగా రోడ్డు విస్తరణకు సహకరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రహదారిలో మలుపులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని, దుకాణాల ముందు సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో నష్టపోయే చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. పుష్కరాల నాటికి అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమానికి యాజమాన్యాలదే బాధ్యత

- ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సభకు హాజరుకావాలని పిలుపు.
- సిరిసిల్ల లో శ్రీ రాజరాజేశ్వర మున్నూరుకాపు సత్రంలో జయంతి సభ.
- తెలంగాణ టీచర్, లెక్చరర్ ఫోరం కమిటీ





**సిరిసిల్ల, ప్రజావాణి** తెలంగాణలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అసంఘటిత పరిస్థితుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థుల భవిష్యత్ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నప్పటికీ, వారి జీవన భద్రత మాత్రం ప్రశ్నార్థకంగా మారిందని తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం పేర్కొంది. ఈ సందర్భంగా మాసం రత్నాకర్, జిల్లా అధ్యక్షులు జక్కుల రాజు మాట్లాడుతూ....పనికి తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ చర్యలు కల్పించడం ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల బాధ్యత అని ఫోరం డిమాండ్ చేసింది. ఫోరం సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 6వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు సిరిసిల్లలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో జయంతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ, రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని 13 మండలాల నుంచి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది స్వచ్ఛందంగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించాలని విజ్ఞప్తి చేశారు. కోవిడ్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సుమారు 36 నెలల వేతనాలను చెల్లించకుండా ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయని ఆరోపించారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా యాజమాన్యాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగింపులు నిలిపివేయాలని, ప్రతి నెల కనీసం రెండు చెల్లింపు సెలవులు (పెయిడ్ లీవ్స్ ) ఇవ్వాలని యాజమాన్యాలను కోరారు. జయ శంకర్ 92వ జయంతి సభ కు ప్రతి ఒక్కరు హాజరు కావాలని కమిటీ పిలుపు నిచ్చింది. ఇక్కడ జిల్లా అధ్యక్షులు జక్కుల రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ పటేల్, రాష్ట్ర నాయకులు సుద్దాల మధుసూదన్ కనపర్తి, జగదీశ్వర్, కోడం నరహరి, చౌటపల్లి రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి నరేష్, జిల్లా కార్యదర్శి కొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాంతియూత నిరసన కార్యక్రమంలో....!

- మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్







**వీర్నపల్లి జూలై 22 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గాంధీ చౌక్ వద్ద బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ప్రతిపక్షనాయకులు రాహుల్ గాంధీ అలాగే ఇతర నాయకుల అరెస్టును నిరసిస్తూ కేంద్రమంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో ఏ ఐ సి సి మరియు టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు డి సి సి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాంతి యూత నిరసన కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తో కలసి నిరసన కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమీన్‌పూర్ సర్కిల్‌లో రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రారంభం.. బీరంగూడ డివిజన్‌కు రూ.9.03 కోట్ల మంజూరుపై కృతజ్ఞతలు తెలిపిన శశిధర్ రెడ్డి





**అమీన్‌పూర్, జూలై 22 (ప్రజావాణి):** అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, బీరంగూడ డివిజన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.9.03 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సూచనలు, సలహాల మేరకు బీరంగూడ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. డివిజన్‌లోని అన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు, స్మశానవాటిక అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మరియు ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బీరంగూడ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మరిన్ని నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. త్వరలోనే డివిజన్‌కు మరిన్ని అభివృద్ధి నిధులు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీరంగూడ, అమీన్‌పూర్ ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, గడ్డం వివేక్ వెంకటస్వామి, అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్‌కు శశిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అనిరుద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. బీరంగూడ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం" అని శశిధర్ రెడ్డి తెలిపారు.

# కలెక్టర్ లక్ష్మి షా చేతుల మీదుగా ప్రతిభ అవార్డు ( మెరిట్ అవార్డు ) అందుకున్న శ్రీ శారద విద్యానికేతన్ హై స్కూల్, మక్కపేట విద్యార్థిని పి. కృష్ణ శ్రీ



**వత్సవాయి జులై 21 మన ప్రజావాణి** ఈ సంవత్సరం అనగా 2026-27 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. చదువులో ముందున్న విద్యార్థులకు ఇచ్చిన ప్రోత్సాహాలలో బాగంగా మండలంలోని మక్కపేట శ్రీ శారద విద్యానికేతన్ స్కూల్ లో పదవ తరగతి చదివిన సింగారం గ్రామానికి చెందిన పి. కృష్ణ శ్రీ సోమవారం విజయవాడ లో కలెక్టర్ లక్ష్మి షా చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకుంది. 2025-26 విద్యా సంవత్సరం గాను 586/600 తమ స్కూల్ లో 10 వ తరగతిలో వత్సవాయి మండలంలో ప్రైవేట్ స్కూల్స్ మొదటి ర్యాంక్ ఎన్టీఆర్ జిల్లాలో 15వ ర్యాంక్ సాధించింది ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం బొల్లా సునీత మాట్లాడుతూవత్సవాయి మండలం ప్రైవేట్ స్కూల్స్ లో మొదటి ర్యాంక్ ఎన్టీఆర్ జిల్లాలో 15 వ ర్యాంక్ మాకు ఎంతో గర్వకారణంగా ఉంది అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్న మన దేశంలో గ్రామాల్లో విద్యార్థుల చదువుకు ఆటంకంముగా యే ఇబ్బంది ఉండకూడదని, చదువును ధ్యేయంగా చేసుకోని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా పి. కృష్ణ శ్రీ మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన స్కూల్ యాజమాన్యానికి, టీచర్స్ కు, తన కుటుంభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నాయకుల ధర్నా రాస్తారోకో





**మన ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 22.** మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ మరియు ప్రతిపక్ష నాయకులు అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధాని నివాసం ఎదుట శాంతియుతంగా ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, పార్లమెంట్‌లో ఈ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించి వాస్తవాలను దేశ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. దేశ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలిపే హక్కును హరించే చర్యలు దేశానికి మంచివి కావని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలను విడనాడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పీసీసీ నాయకులు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, NUSI ,యువజన కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువజనులు మరియు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొనారు.

# ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా జాగ్రత్తలు చేపట్టాలి.

- వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని.



**హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 22, ప్రజావాణి:** ఓటరు జాబితా లో ఉన్న ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వికలాంగుల కమిషన్ చైర్మన్, సర్ ప్రోగ్రాం హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్తినేని వీరయ్య సూచించారు. సర్ ప్రోగ్రాం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోతిలాల్ నాయక్ నేతృత్వంలో బుధవారం పాలకవీడు మండలంలోని కల్మెట తండా, రావిపాడు, జాన్ పహాడ్, మహంకాళి గూడెం తదితర గ్రామాలలో ఎన్యుమరేషన్ ఫారాల తిరిగి సేకరణ, డిజిటలైజేషన్ కార్యక్రమాలపై బిఎల్వోల తో మాట్లాడి ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. అవగాహన లేని ఓటర్లను చైతన్య పరుస్తూ ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను నింపి బిఎల్ఓ లకు తిరిగి అందించేందుకు సహాయపడాలన్నారు. లేనిచో అర్హులైన ఓటర్ సైతం ఓటు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆగస్టు 3 లోగా డిజిటలైజేషన్ కార్యక్రమం పూర్తయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఆయన వెంట శూన్యపాడ్, మహంకాళి గూడెం, రావిపాడు, కల్మట తండా గ్రామాల సర్పంచులు నీమానాయక్, పిడమర్తి దాసు, సుశీల ఏసు, చరణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శోభన్, పిడమర్తి ప్రేమ్ కుమార్, దావీదు , రాము సైదా వీరన్న తదితరులున్నారు.

# మంథని మీడియా స్వర్ణోత్సవాలు

● సీనియర్ జర్నలిస్టులకు సత్కారం




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 22, ప్రజావాణి:** మంథని అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మంథని మీడియా స్వర్ణోత్సవాలు ఆగస్టు 10న నిర్వహించనున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కార్యక్రమ నిర్వాహకుడు కొండేల మారుతి కోరారు. మంథని ప్రాంతంలో పత్రికా రంగంలో 25 సంవత్సరాలుగా విశేష సేవలందించిన జర్నలిస్టులకు రజతోత్సవ బహుకృతి మెమెంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా, టీవీ ఛానళ్లు, సోషల్ మరియు డిజిటల్ మీడియాల్లో సేవలందిస్తున్న జర్నలిస్టులకు ప్రశంసాపత్రాలతో సత్కారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మంథనికి చెందిన రాష్ట్రస్థాయి జర్నలిస్టులతో పాటు నియోజకవర్గంలోని వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న రిపోర్టర్లందరినీ ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రజాహిత వార్తల ప్రదర్శనతో పాటు జర్నలిజం రంగానికి చెందిన ప్రముఖులు, రాష్ట్రస్థాయి విశిష్ట అతిథులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం, కార్యక్రమ నిర్వాహకుడు కొండేల మారుతి, సమన్వయకర్త నారమల్ల కృష్ణ మంథని విద్యార్థి యువత వేదిక ద్వారా స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విలేకరులకు రక్షణ, సంక్షేమ రాయితీలు కల్పించాలి:

● డీజేఎఫ్ (డౌ) జిల్లా అధ్యక్షుడు బూడిద రాజు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 22, ప్రజావాణి:** సమాజానికి నిజాలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న విలేకరులకు ప్రభుత్వం రక్షణతో పాటు సంక్షేమ రాయితీలు కల్పించాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వర్కింగ్ (DJF-W) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బూడిద రాజు డిమాండ్ చేశారు. మంథనిలో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో విలేకరులు ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, ఉద్రిక్త పరిస్థితులు, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనల సమయంలో సైతం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వేగంగా, నమ్మకమైన సమాచారం అందించేందుకు నిరంతరం విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, జర్నలిస్టులకు తగిన ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య బీమా, అక్రిడేషన్ కార్డులు, గృహ స్థలాల కేటాయింపు, అత్యవసర ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేసి అర్హులైన ప్రతి విలేకరికి అందించాలని కోరారు. వార్తల సేకరణలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం గుర్తించి, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం మెరుగుపడితే ప్రజలకు మరింత నాణ్యమైన, విశ్వసనీయమైన వార్తలను అందించే అవకాశం ఉంటుందని బూడిద రాజు అభిప్రాయపడ్డారు.

# పిండిప్రోలులో విషాదం: బాధిత కుటుంబాన్ని పరామర్శించిన : కందాళ...






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఇటీవల చెన్న సుగుణమ్మ గారి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన దుండగులు, ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లే క్రమంలో ఆమె ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ విషాదకర సంఘటన తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం సుగుణమ్మ కుటుంబాన్ని స్వయంగా కలిసి పరామర్శించారు. జరిగిన దారుణం గురించి అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఆయన, వృద్ధురాలి మృతికి కారణమైన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

# చేగుంటలో నీట్ పేపర్ లీక్ ఘటన పై కాంగ్రెస్ పార్టీ ధర్నా..

● చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్....





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** టీపీసీసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి అదేశాల మేరకు ఇటీవల నీట్ ప్రశ్న పత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని భారత దేశ విద్యార్థులు మొత్తం డిల్లీ లో జంతర్ మంతర్ ప్రాంతంలో నిరసన కార్యక్రమనికి మద్దతుగా లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి అరెస్ట్ ను ఖండిస్తూ చేగుంట గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం తెస్తూ మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం ప్రజాసామ్యంనికి విద్దూరం నీట్ ప్రశ్న పత్రం లీకేజీ బాధ్యత వహించి విద్యా శాఖ మంత్రి మరియు విద్యార్థుల పై పోలీస్ అధికారులు లాటిఛార్జ్ చేసిన విషయం పై నైతికంగా హోమ్ శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్ ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్,చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,ఉపసర్పంచ్ రఫీ,ఎఎంసి డైరెక్టర్లు మొజామిల్,స్టాలిన్ నర్సింలు, వివిధ గ్రామ సర్పంచ్ కర్రే శంకరయ్య వివిధ గ్రామ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,బొల్ల ప్రశాంత్,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, కాశబోయిన మహేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌంశెట్టి సతీష్, నలీల్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు,గ్రామ కాంగ్రెస్ నాయకులు రాకేష్,బాబు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ -- నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

**మన ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 22.** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారితో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నీట్ (NEET) పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో SIR కోఆర్డినేటర్ వెన్నెల గారు, అన్వేష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ముందుగా నర్సాపూర్ చిల్డ్రన్స్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి నర్సాపూర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ ఘటన వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, NSUI నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










# బీరప్పగడ్డ డివిజన్‌లో ప్రచార రథాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, కుటుంబ సభ్యుల వివరాల నమోదు, ఇతర అవసరమైన మార్పులు వంటి అన్ని ప్రక్రియలను ఆగస్టు 3వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కట్టుబడి ఉందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు పూర్తి సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఇర్షాద్ ఖాన్ ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ప్రచార రథం బీరప్పగడ్డ డివిజన్‌తో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలు, బస్తీలు, నివాస ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించనుంది. ప్రతి ఇంటికి చేరుకుని ఓటరు నమోదు, సవరణలు, అవసరమైన పత్రాలు, బి ఎల్ ఓ లను ఎలా సంప్రదించాలి, ఫారాలను ఎలా నింపాలి వంటి అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించనుంది. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ఎలాంటి అపోహలకు తావు లేకుండా, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును కాపాడుకునేలా చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రతి ఓటరికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ భూషణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అడ్ల ఆంజయ్య మొహ్సిన్, రాజశేఖర్, వహీద్, నాగూర్ బాషా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు







# విద్యార్థులపై లాఠీఛార్జికి నిరసన

● మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మల దహనం

**నంగునూరు, జూలై 22:** ఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం పట్ల నిరసనగా నంగునూరు మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని విమర్శించారు. దీనికి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బల ప్రయోగానికి దిగడం దురదృష్టకరమని తెలిపారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకోవడం, ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనలకు నిరసనగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మలను దహనం చేశారు. నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచి ముక్కెర లింగం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేశ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పంగ రాజశేఖర రెడ్డి, బంగారి నర్సింలు, ఆదిమూలం మైసయ్య, గౌరబోయిన సంపత్, దాసరి కిషన్, రాగుల కనకయ్య, బస్వరాజు రాములు, బండి తిరుపతి, బాలయ్య, తుపాకుల శ్రీనివాస్, సంద బోయిన తిరుపతి, ఆరేపల్లి సురేశ్, పాలెపు నర్సింలు, సుంకరి శేఖర్, గణపురం భాను, ఆవుల నాగరాజు, దబ్బెట మహేశ్, సాంబయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో పోలీసులు దిష్టిబొమ్మల దహనం కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.





# ఓటరు జాబితా ప్రక్షాళనకు ప్రజల సహకారం

- ఖానాపూర్‌లో సర్ డిజిటలైజేషన్ శత శాతం పూర్తి
- 1035 మంది ఓటర్ల వివరాల నమోదు
- 78 ఓటర్ల తొలగింపు

**నంగునూరు, జూలై 22** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామం ఓటరు జాబితా ప్రక్షాళనలో ఆదర్శంగా నిలిచింది. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చేపట్టిన డిజిటలైజేషన్ ప్రక్రియను శత శాతం పూర్తి చేశామని గ్రామ సర్పంచ్ బల్ల మల్లేశం తెలిపారు. గ్రామ ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతంగా ముగించామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో నమోదైన మొత్తం 1035 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. 1035 మంది వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేశారు. బీఎల్ఓ రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, జీపీఓ ఆంజనేయులు సమిష్టిగా కృషి చేసినట్లు తెలిపారు. డిజిటలైజేషన్ సందర్భంగా గ్రామ ఓటరు జాబితాలో పలు మార్పులు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన 45 మంది ఓటర్లను, మరణించిన 27 మంది ఓటర్లను, రెండు చోట్లున ఓట్లు కల్గిన ఉన్న ఆరుగురి పేర్లను జాబితా నుంచి తొలగించే ప్రక్రియను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. దీంతో గ్రామ ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మారిందని అధికారులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బల్ల మల్లేశం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని చెప్పారు. ప్రతి అర్హుడైన వ్యక్తి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహకరించడం వల్లే నిర్ణీత గడువులోపు 100 శాతం డిజిటలైజేషన్ సాధ్యమైందన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన బీఎల్ఓ రేణుక, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఖానాపూర్ గ్రామం సాధించిన ఈ విజయాన్ని ఇతర గ్రామాలు కూడా ఆదర్శంగా తీసుకుని ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.






# కాంగ్రెస్ అగ్రనేతల అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా కోటగిరిలో కాంగ్రెస్ నాయకుల నిరసనలు

- పేపర్ లీకేజ్ పై కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పాలి.
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్.
- కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి.
- మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్.



**కోటగిరి/ప్రజావాణి:-** నీట్ పేపర్ లీకేజ్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజ్ పై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించాలని మాజీ ఎంపీపీ గంగాధర దేశాయ్ డిమాండ్ చేశారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టు లకు నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా షాహిద్ హుస్సేన్, గంగాధర్ దేశాయ్ మాట్లాడుతూ. నీట్ పేపర్ లీకేజ్ పై శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేయించడం హేయమైన చర్య అని అన్నారు. పేపర్ లీకేజ్ పై పార్లమెంటులో చర్చ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపిస్త లేదని అన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమా ? ఒక రాజకీయ్య నాయకుడి రాజీనామా ముఖ్యమా అనీ ప్రశ్నించారు. దేశ యువత కోసం సుదీర్ఘ కాలంగా దీక్ష చేస్తున్న వ్యక్తి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఈ కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్టు వివరించడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వారిని అనగదొక్కడం సరైన చర్య కాదని. త్వరలోనే యువకులు, విద్యార్థులు రైతులు, దేశ ప్రజానీకం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, వైస్ చైర్మన్ కులకర్ణి అనిల్, పిఎసిఎస్ కోటగిరి చైర్మన్ కూచి సిద్దు, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, ఎత్తొండ క్యాంప్ సర్పంచ్ గైని వీరమణి అర్జున్, సుంకిని మాజీ సర్పంచ్ బీర్గొండ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వహీద్, హైమద్, అఫ్జల్, ఖాదర్, శ్రీనివాస్, శంకర్, విఠల్, జుబేర్, సాయిలు, అబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాలను పరిశీలించిన మంద సంజీవరెడ్డి

- ఓటర్లకు ప్రత్యేక అవగాహన కల్పించాలని అధికారులకు సూచన





**మేడిపల్లి జూలై 22( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాలను బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ పలువురు నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి హెల్ప్ డెస్క్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు, చేస్తూ, ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఈ అవకాశాన్ని ఓటర్ల సద్వినియోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బోయిని బిక్షపతి, ఏనుగు లక్ష్మయ్య, బందారం నగేష్ గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్, ఎల్లగొని శ్రీహరి గౌడ్, మన్నే ప్రభాకర్ రెడ్డి, మైసగళ్ళ శ్రీకాంత్, ఎర్రగుడ్ల సత్యమూర్తి యాదవ్, సామల బాల్ రెడ్డి, అధికారులు, బి ఎల్ వో లు, బిఆర్ ఎస్, బి ఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులలో భాగంగా కృత్రిమ మేధస్సు ను ఉపయోగించల్సిన అవసరం ఉంది


- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రభుత్వ ఉద్యోగులు రోజువారి విధులలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధస్సు ను ఉపయోగించి ప్రభుత్వ పాలనలో ాూ× సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం, పనిని సులభతరం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ పని చేయడం, పనిలో తప్పులు దొర్లకుండా చూడడం, పనిని సులభతరం చేయడానికి ఎఐ ఎంతగానో ఉపయోగ పడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు, కలెక్టరేట్ సిబ్బందికి ఏర్పాటు చేసిన ఎఐ శిక్షణ కార్యకమానికి డిఆర్ఓ మాలతితో కలిసి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టి ఫైబర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఈ ఎఐ శిక్షణ కార్యక్రమం అందరికి ఎంతగానో ఉపయోగపడుతుందనే అభిప్రాయంతో జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించడం చాలా సంతోషకరమన్నారు. మారుతున్న సాంకేతికతకనుగుణంగా అధికారులు సిబ్బంది అందరు తమ తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతోగానో తోడ్పడుతాయన్నారు మొదటి పారిశ్రామిక విప్లవం స్టీమ్ ఇంజన్, రెండవ పారిశ్రామిక విప్లవం విద్యుత్ ఆవిష్కరణ, మూడవది డిజిటలైజేషన్---అంటే కంప్యూటర్ ఆవిష్కరణ, ఇక నాలుగవది ప్రస్తుత యుగం A విప్లవం---ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధస్సు అందులో భాగంగా చాట్‌జీపీటీ వంటి ాూ× టూల్స్ అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గతంలో పనులు ఎలా జరిగాయో అధ్యయనం చేసి, తదుపరి చర్యలను ముందుగానే ఊహించి, తదనుగుణంగా ఆఫీస్ ఫైళ్ల నిర్వహణ, ఆఫీసుల్లో ప్రతిరోజూ డ్రాఫ్టింగ్, నోటింగ్ వంటి పనులు, ఫైల్ మూవ్‌మెంట్ వంటి పనులను సులభతరం చేస్తుందన్నారు. డ్రాఫ్టింగ్ లలో జరిగే వ్యాకరణ దోషాలు లేదా స్పెల్లింగ్ తప్పులనుఈ ఏఐ ద్వారా సరిచేసుకోవచ్చాన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్లు, పాంప్లెట్లు, లేదా ఫ్లెక్సీ బ్యానర్లు డిజైన్ చేయడానికి ఈ టూల్స్ అద్భుతంగా పనిచేస్తాయన్నారు. AI ఒక సహాయకారి మాత్రమే కాని ప్రత్యామ్నాయం కాదని AI టూల్స్ ఎంతో ఉపయోగపడినప్పటికీ, వాటిని 100% గుడ్డిగా నమ్మకూడదని తెలిపారు. ాూ× ఇచ్చిన సమాచారాన్ని మీరు తప్పనిసరిగా ఒకసారి సరిచూసుకోవాలని AI టూల్స్ ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉన్నాయన్నారు. మానవ మేధస్సును మించిన ఆర్టిఫిషియల్ టూల్ కానీ, యంత్రం కానీ ప్రపంచంలో ఏదీ లేదని స్పష్టం చేసారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది పనిని సులభతరం చేసే ఒక సహాయకారి మాత్రమే, ప్రభుత్వంలో తుది నిర్ణయం ఎప్పుడూ ఒక అధికారి లేదా ఉద్యోగి మాత్రమే తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో AI సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం, పనిని సులభతరం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాలపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. డేటా విశ్లేషణ, నివేదికల తయారీ, లేఖల ముసాయిదా, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం రోజువారీ కార్యాలయ పనుల్లో AIని ఎలా ఉపయోగించాలో శిక్షకులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అధికారులు సిబ్బంది అనేక సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 'సూపర్ టీచర్' బృందానికి, వాసుదేవ్, రాజు లకు అదనపు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాటరీ పేలి బాలుడు మృతి.... చింతలమానేపల్లి మండలంలో విషాదం



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్, జులై 22, (చింతలమానేపల్లి):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామంలో శోచనీయ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నికడి గణేష్ కుమారుడు లోకేష్ ఇంట్లో ఆడుకుంటున్న సమయంలో గుర్తుతెలియని చిన్న బ్యాటరీని నోటితో కొరికినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా బ్యాటరీ పేలిపోవడంతో చిన్నారి ముఖం, చేతులతో పాటు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు శబ్దం విని కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని తీవ్రంగా గాయపడిన లోకేష్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలోనే మార్గమధ్యలో చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషాద ఘటనతో గూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారి మృతితో తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున వారి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

# మున్సిపల్ వాటర్ సప్లయ్ సిబ్బంది తో సమావేశమైన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి



**జమ్మికుంట జులై 22 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ వాటర్ సప్లయ్ సిబ్బంది సమావేశమైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో 30 వార్డులలో ప్రస్తుత వర్షాకాలం దృశ్య నీటి సరఫరా విషయంలో అక్కడక్కడ పైపు లైన్ లీకేజ్ ఉన్నట్లయితే వాటిని వాటిని గుర్తించండి లేనిచో ప్రజలకు వర్షకాలంలో వర్షాల వల్ల ప్రజలకు కలుషిత నీరు వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది కనుక వాటిని గుర్తించి తగు చర్యలు తీసుకోగలరని తెలిపిన మున్సిపల్ చైర్మన్ ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి రాజిరెడ్డి వాటర్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సత్య సాయిమానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

- బీఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో
- ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కొలుగూరి సురేష్





**జమ్మికుంట జులై 22 (ప్రజావాణి)** కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో ఉన్న శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారుఅనంతరం పండ్లుస్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమయ్యారుఈ సందర్భంగా కొమ్ము నరేష్ 8 వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్ జవాజి అనిల్ మాట్లాడుతూమాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలిసి క్రియాశీల పాత్ర పోషించాడని అన్నారు. ప్రజాసేవకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ సామాజిక సంక్షేమానికి కృషి చేశారని కొనియాడారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను దివ్యాంగులు ప్రత్యేక అవసరాలున్న పిల్లల మధ్య నిర్వహించడం సంతోషంగాఉందన్నారుపాఠశాల నిర్వాహకులు సూత్రం బుచ్చి రాములు మాట్లాడుతూజన్మదిన వేడుకలను నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు చింతల కౌశిక్ శ్రీనివాస్ గురుకుంట్ల మధుకర్ మేకల రవీందర్ శివకుమార్ సన్నీ సంపత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# విక్రమ్-1 రాకెట్ విజయంలో నిజామాబాద్ జిల్లా బిడ్డ సత్తా

- రాకెట్ బృందంలో కోటగిరి యువ ఇంజనీర్.
- యువతకు స్ఫూర్తిగా గ్రామం నుంచి అంతరిక్షం వరకు.
- కోటగిరికి చెందిన మహాజన్ అఖిల్ కీలక పాత్ర.







**కోటగిరి/ప్రజావాణి:-** భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1విజయంలో నిజామాబాద్ జిల్లా బిడ్డ కీలక పాత్ర పోషించారు. కోటగిరి మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ మహాజన్ విఠల్ కుమారుడు మహాజన్ అఖిల్ హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. విక్రమ్ -1 రాకెట్ తయారీ, ప్రయోగంలో ఆయన సాంకేతిక బృందంలో భాగంగా ఉన్నారు. ఎంటెక్ పవర్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన అఖిల్ ఆరు సంవత్సరాల పాటు డిఆర్డిఓలో రీసెర్చ్ అసిస్టెంట్ గా సేవలందించారు. రక్షణ రంగంలో పొందిన అనుభవంతో ఆయన ప్రస్తుతం దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ స్పేస్ కంపెనీలో ఇంజనీర్ గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపేందుకు రూపొందించబడింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న అఖిల్ విజయం జిల్లా యువతకు స్ఫూర్తిగా నిలిచింది కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు అని ఆయన సొంతూరు ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు అఖిల్ విజయాన్ని అభినందిస్తున్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నేతలు







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 22:** ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పెద్దపల్లి పట్టణ, మండల శాఖల ఆధ్వర్యం లో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని గుర్తిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ ఆరోపణలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. నీట్ పరీక్షల అంశంపై విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడంతో పాటు దేశ సమగ్రతకు భంగం కలిగించే వ్యాఖ్యలను కాంగ్రెస్ మానుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ పేంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు, సర్పంచ్ వెల్పుల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, మహంతా కృష్ణ, సమ్మయ్య, ఈర్ల శంకర్, ఒళ్ళ తిరుపతి, ఎల్లంపల్లి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, గుడ్ల సతీష్, ఉప్పు కిరణ్, మనోహర్, సతీష్, రాజు, ఫహీం, సురేందర్, అఖిల్, సందీప్, మంతెన కృష్ణ, మధుకర్, అనిల్, అంజి, శివతో పాటు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారం లు నిర్నేత సమయంలో బిఎల్ఓ లకు అందజేయండి

● చిల్కా నగర్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా సర్ సహాయక కేంద్రాలు సమర్థంగా పనిచేయాలి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం నాడు తమ ఎన్యూమరేషన్ ఫారం ని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి వారి కార్యాలయంలో అందజేశారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియ సాఫీగా జరిగేలా బీరప్ప గడ్డ చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు, అదేవిధంగా నిజమైన ఓటర్ల కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బిఎల్వోల తో సమన్వయం చేసుకుంటూ వారికి సహకరించాలని సూచించారు, అదేవిధంగా ప్రజలకు కూడా వారికి అందిన ఎన్యూమరేషన్ ఫారం లు నిర్ణీత సమయంలో పూర్తి చేసి బిఎల్ఓ లకు లేదా బిఎల్ఏ లకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ అదృశ్యం: చంద్రకళ ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం



**//వేములవాడ// జులై - 22 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. నాగయ్య పల్లి గ్రామానికి చెందిన సూర చంద్రకళ (37) గత నాలుగు రోజులుగా కనిపించకుండా పోవడంతో కుటుంబంలో ఆందోళన నెలకొంది. సూర చంద్రకళ వయసు: 37 సంవత్సరాలు నాగాయపల్లి, వేములవాడ రూరల్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా అదృశ్యమైన తేదీ, సమయం: జూలై 18, 2026 ఉదయం ఆ సమయంలో ధరించిన దుస్తులు: నీలం మరియు ఆకుపచ్చ రంగు చీర చంద్రకళ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెంటనే బంధువుల ఇళ్లలో, స్నేహితులను అడిగి, వేములవాడ శ్రీ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో కూడా వెతికారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆమె భర్త సూర పర్శరాములు మాట్లాడుతూ, "నాలుగు రోజులుగా భార్య కోసం వెతుకుతున్నాం. ఎక్కడా కనిపించలేదు. ఎవరైనా చూసినా, ఏమైనా సమాచారం తెలిసినా దయచేసి చెప్పండి" అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రకళను ఎక్కడైనా చూసిన వారు, ఆమె గురించి ఏ చిన్న సమాచారం తెలిసినా వెంటనే ఈ నంబర్‌కు కాల్ చేయాలని కోరుతున్నారు.సంప్రదింపు నంబర్: 9121350728 ఒక మహిళ ఇంటికి సురక్షితంగా చేరాలంటే మన అందరి సహాయం అవసరం. దయచేసి ఈ వార్తను మీ వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియాలో ఎక్కువ మందికి షేర్ చేయండి. ఒక్క షేర్ చంద్రకళను ఆమె కుటుంబానికి చేర్చవచ్చు.గమనిక: ఎవరైనా తప్పుడు సమాచారం ఇవ్వకుండా, నిజమైన ఆచూకీ తెలిస్తేనే కుటుంబ సభ్యులకు తెలియజేయండి.

## నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై పీడీ యాక్ట్ పెట్టాలి - వర్కల శివకిశోర్ గౌడ్



**మేడిపల్లి జూలై 22( మన ప్రజావాణి)** నీట్ పేపర్ లీకేజీలు,విద్యా వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కో- కన్వీనర్ వర్కల శివ కిశోర్ గౌడ్ డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులపై విద్యార్థులపై ఎలాంటి కేసులు లేకుండా బేషరతుగా విడుదల చేయాలనీ వర్కల శివ గౌడ్ పత్రిక ప్రకటనలో తెలిపారు.నీట్ 2026 పేపర్ లీక్ వల్ల 22.79 లక్షలాది మంది విద్యార్థుల జీవితాలపై తీవ్రమైన దుష్ప్రభావాన్ని చూపుతున్నాయి.ఎంతో మంది విద్యార్థులు తమ భవిష్యత్ బంగారు బాటల వైపు అడుగులు వేస్తున్నాయాని కన్న కలలు,కల కలగానే మిగిలిపోయాయన్నారు. అంకితభావంతో చదివిన విద్యార్థులకు అన్యాయం జరగడం,పేపర్ లికేజీ వల్ల పరీక్షల రద్దు చేసి మళ్ళీ నిర్వహించిన సంగతి విధితమే,దీని వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యల చేసుకుంటూ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి భవిష్యత్ లో ఎలాంటి ప్రభుత్వ పరీక్షలకు సంబందించిన పేపర్ లికేజీ చేస్తే పది సంవత్సరాలు కఠిన శిక్ష అమలయ్యేల చట్టం రూపొందించాలని ఆయన అన్నారు.

## నీట్ అంశంపై ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన.. ప్రియాంక గాంధీతో కలిసి పాల్గొన్న

● ఎంపీ గడ్డం వంశీకృష్ణ






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 22** న్యూఢిల్లీ, నీట్ పరీక్షల నిర్వహణ, విద్యార్థుల భవిష్యత్తు, వైద్య విద్యలో నెలకొన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో నిర్వహించిన ఆందోళనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో కలిసి ఆయన నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా "సేవ్ లివ్స్ , స్టాప్ నీట్ ", "ఔర్ చిల్డ్రన్స్ స్ ఫ్యూచర్ స్ నాట్ ఫర్ సాలె " అంటూ నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణ పై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకూడదని, వారికి న్యాయం జరిగేలా పారదర్శక చర్యలు తీసుకోవాలని కోరారు."మన పిల్లల భవిష్యత్తు అమ్మకానికి కాదు" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పేపర్ లీకేజీలపై కాంగ్రెస్ ఆందోళన..

● పెద్దపల్లిలో మోడీ దిష్టిబొమ్మ దహనం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 22:**నీట్ పరీక్షల లీకేజీ, వరుస పేపర్ లీకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నేతృత్వంలో కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి, అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. నీట్ పరీక్ష లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందని విమర్శించారు.దేశంలో గత 12 ఏళ్లలో అనేక ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయని, నిరుద్యోగ యువతను బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల లీకేజీలతో మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఢిల్లీలో శాంతియుత నిరసనకు వెళ్లిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని ఆయన మండిపడ్డారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులకు పాల్పడటం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా, సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నరేష్ తదితర పోలీసులు అక్కడికి చేరుకుని దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు నూగిల్ల మల్లన్న, బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, కూర మల్లారెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, కొమ్ము పోచాలు, సింగిల్ విండో చైర్మన్లు సామ రాజేశ్వర్ రెడ్డి, చిలుక సతీష్, ముత్యాల నరేష్, కళ్లేపల్లి జానీ, మండల పార్టీ అధ్యక్షులు గాజవేన సదయ్య, భూషణవేణ సురేష్ గౌడ్, బూతగడ్డ సంపత్, వేగోలం అబ్బయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రాజేందర్, సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, ఆరే సంతోష్, దాన్నాయక దామోదర్ రావు, ఆడేపు వెంకటేష్, ఆర్కుట్ సంతోష్, ప్రదీప్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం

- లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ
- టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి ఆధ్వర్యంలో
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగురి సదయ్య కౌన్సిలర్లు





**జమ్మికుంట జిల్లా 22 (ప్రజావాణి)**లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ రోజు టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి ఆధ్వర్యంలోదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందిప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడం ప్రశ్నించే స్వరాలపై దాడులు చేయడం అత్యంత దురదృష్టకరం రాజకీయ విభేదాలు ప్రజాస్వామ్యంలో సహజం అయితే వాటికి సమాధానం హింస బెదిరింపులు దాడులు కావు. ఇటువంటి ఘటనలు దేశ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయిప్రజల సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం దేశంలో చట్ట పరిపాలన అందరికీ సమానంగా ఉండాలని ప్రతిపక్ష నాయకుల భద్రతను కూడా ప్రభుత్వం నిర్ధారించాలని కోరుతున్నాంఈ నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరుగుతున్న చర్యలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాంప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువలు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుంది అని ఆగ్రహం వ్యక్తం చేసారుఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగురి సదయ్య జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్స్ ఒగ్గు రమేష్ శ్రీపతి స్వర్ణలత నరేష్ పాతకాల మౌనిక అనిల్ చంద రాజు ఎగితా సుజాత అశోక్ మాచర్ల రాజు యట్ల సునీత అశోక్ కుతాడి తిరుపతి ముద్దామల్ల రవి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్ రావు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాని లింగ రావుపూదరి శివ కుమార్ గౌడ్ సలీం మండ అశోక్ ఆడెపు కిరణ్ దొగ్గల భాస్కర్ శ్రీనివాస్ పాత ప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కుమ్మరి శ్యామ్ సజ్జద్ మొహ్మద్ సన్నీ రాజ్ కుమార్ జఫ్ఫానియా గుర్రం ప్రవీణ్ చెంచాల శ్రీనివాస్ ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తల్లికి వందనం దేశ చరిత్రలోనే ఒక రికార్డ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- గాడి తప్పిన విద్యా వ్యవస్థను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత నారా లోకేష్ దే
- అర్బన్ నియోజకవర్గం విద్యార్థుల తరపున మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు
- సీబీఎన్ అనే ఒక బ్రాండ్ రాష్ట్రానికి వరమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంత పురం బ్యూరో జూలై 22 మన ప్రజా వాణి** తల్లికి వందనం దేశంలోనే ఒక రికార్డ్ అని.. బడికి వెళ్లే పిల్లలకు ఒకేసారి రూ.10120 కోట్లు అందించడం ఒక ఆంధ్రప్రదేశ్లో మాత్రమే జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తల్లికి వందనం పథకం కింద నిధులు విడుదల చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. పైగా రాష్ట్రంలో అనేక స్కాములను చేసి ఆంధ్రప్రదేశ్ ను స్కామాంధ్రప్రదేశ్ గా మార్చారని విమర్శలు చేశారు. లిక్కర్ స్కాం లో 3500 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని...ఇందులో రోజుకు ఒకరి పేరు బయటకు వస్తోందని దగ్గుపాటి అన్నారు. బటన్లు నొక్కుతున్నామంటూ కేవలం వైసీపీ వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించి మిగిలిన వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. జగన్ రెడ్డి 10 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. కేవలం సిబిఎన్ అనే ఒక బ్రాండ్ తో ప్రఖ్యాత గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాలో ఐదవ జనరేషన్ కు చెందిన ఫైటర్ జట్లు తయారవుతాయంటే అది మన ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ ను అభివృద్ధి చేశారు కాబట్టే..తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం ఆదాయం ఒక హైదరాబాద్ నుంచే వస్తోందని దగ్గుపాటి అన్నారు. జగన్ రెడ్డి అవినీతిలో కూరుకుపోయి విద్యాశాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఇలాంటి శాఖను తీసుకున్న మంత్రి నారా లోకేష్ నేడు దేశంలోనే ఒక ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు పోటీ పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు సిఫార్సులు చేయమని తనను అడుగుతున్నారంటే విద్యా శాఖలో వచ్చిన మార్పులను మనం అర్థం చేసుకోవచ్చున్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి తన బొమ్మలు వేసుకున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప వ్యక్తుల ఫోటోలతో విద్యా కానుక కిట్లను అందజేస్తున్నారన్నారు. గత ఏడాది 64 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు చేశారన్నారు. ఈ ఏడాది 67 లక్షల మందికి 10వేల 120 కోట్ల రూపాయల మేర తల్లికి వందనం కింద విడుదల చేశారన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున విద్య కోసం ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని దగ్గుపాటి అన్నారు. గతంలో ఇంట్లో ఒక్కరికి మాత్రమే ఈ సహాయమందేదని.. మిగిలిన పిల్లలు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. కానీ అలాంటి అవకాశం లేకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని... ఇది మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

## కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టుకు నిరసనగా చలో లోక్ భవన్...

● పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 22**లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ ప్రియాంక గాంధీల అప్రజాస్వామ్య అరెస్టుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని లోక్ భవన్ వద్ద నిర్వహించిన 'చలో లోక్ భవన్' కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు , ప్రశ్నా పత్రాల లీక్ వ్యవహారం పై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ , కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని , రాజ్యాంగ విలువలను పరి రక్షించడం ప్రతి ప్రజా స్వామ్య వాదిపై ఉన్న బాధ్యతని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ సహించ దని , ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం పంజా గుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొని పోలీసులు అదుపులోకి తీసుకున్న మంత్రి వివేక్ వెంకట స్వామి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ని కలిసి సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగు తుందని పేర్కొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు

- ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన విద్యార్థులు.. ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగం

**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జులై 2026**వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు--2026ను ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించారు. పాఠశాల యాజమాన్యం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించగా, పోలింగ్ కేంద్రంలో విద్యార్థులు క్రమశిక్షణతో వరుసలో నిలబడి ఓటు వేశారు. ఎన్నికల




ప్రక్రియను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎన్నికల కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని, బాధ్యతాయుత నాయకులను ఎన్నుకునే సంస్కారం చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో పెంపొందాలని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, ఇటువంటి ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, నిర్ణయ సామర్థ్యం మరియు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో పాటు ఓటు హక్కును వినియోగించిన ప్రతి విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. ప్రజాస్వామ్య విలువలను విద్యార్థుల్లో పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు ఆదర్శప్రాయంగా నిలిచాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకోవాలి

- ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- చందుర్తి మండలం మల్యాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జులై 2026**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పులి పద్మ, పీసరి శిరీష కు



సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెట్టారు? ఫోటోలు ఆన్లైన్లో అప్ లోడ్ చేస్తున్నారా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా అని ఆరా తీశారు. ఎప్పటిలోగా ఇండ్లు పూర్తి చేస్తారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని.. తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి.. లబ్ధిదారుల ఇబ్బందులు దూరం చేయాలని ఆదేశించారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణ

- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 22**తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేలాది మంది భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణ పూర్తి చేసి , కొండ పై ఉన్న ప్రధాన ఆలయానికి చేరుకుని లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఆశీర్వచనం అందించగా , ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అంద జేసి సత్కరించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య





మాట్లాడుతూ స్వాతి నక్షత్రం రోజున శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి గిరిప్రదక్షిణలో పాల్గొనడం ఎంతో ఆనందంగా , ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో , ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. యాదగిరిగుట్ట దేవస్థానం రాష్ట్రంలోనే అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా మరింత అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసర మైన చర్యలు తీసు కుంటోందని , భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ గిరి ప్రదక్షిణలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ , పలువురు ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు , కార్యకర్తలు , ఆలయ అధికారులు , అర్చకులు , అలాగే వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# మీరు గాంధీ భవన్ ముట్టడిస్తే మేము బీజేపీ ఆఫీస్ ముట్టడిస్తాం

- రాహుల్ గాంధీ చెప్పినట్లు ప్రధాని మోడీ దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- జగ్గారెడ్డి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్
- పేపర్ లీకేజీ ఘటనపై రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఇంటి ముందు ధర్నా చేస్తే తప్పేంటి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గాంధీ భవన్ కి వచ్చి ఏం చేస్తారు
- మీరు గాంధీ భవన్ కి వస్తే, మేము బిజెపి ఆఫీస్ సి ముట్టడిస్తాం
- మీకు చేతనైతే ప్రధాని మోడీతో విద్యార్థులకు క్షమాపణ చెప్పించండి
- నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని రాజీనామా చేయించండి
- లేదంటే మిమ్మల్ని, కేంద్ర మంత్రులని ఘెరావ్ చేస్తాం
- కేంద్ర ప్రభుత్వం నీట్ విద్యార్థులకు కనీసం క్షమాపణ చెప్పలేదు
- ప్రధాని మొండిగా వ్యవహరిస్తున్నారు...ప్రధాని బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మతం, దేవుడి పేరుతో ఓట్లు తెచ్చుకున్న బీజేపీకి విద్యార్థుల సమస్యలు పట్టవు



**మన సమగ్ర ప్రజావాణి జూలై 22 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు డిల్లీ లో ప్రధాని నివాసం ముందు ధర్నా చేసి దేశ ప్రజల మనోభావాలను కించ పరచారని, అందుకు ప్రతిగా గాంధీ భవన్ ను ముట్టడిస్తామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు వ్యాఖ్యలపై టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థుల పై విచక్షణా రహితంగా దాడి చేసి తప్పు చేసిన బీజేపీ తిరిగి తమ గాంధీ భవన్ ను ముట్టడి స్తామనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు గాంధీ భవన్ ను ముట్టడిస్తే తాము బీజేపీ





కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. బీజేపీ నేతలతో పాటు కేంద్ర మంత్రులను సైతం ఘెరావ్ చేస్తామన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ తో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసినందుకు విద్యార్థులను ఘోరంగా చితకబాదడం దారుణమన్నారు. ఈ ఘటన కు నిరసనగా పిఎం ఇంటి ఎదుట రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ధర్నా చేశారని అన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు దేశం లోని విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

# ఐఎఫ్ఎస్ విజేత శశాంక్‌కు ఘన సన్మానం




**కుందారం,జూలై22,ప్రజావాణి:** ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (IFS) 2025 ఫలితాల్లో ఆల్ ఇండియా 78వ ర్యాంకు, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన దహగామ శశాంక్‌ను బుధవారం కుందారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఛత్రపతి శివాజీ సేన సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ చిరు సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, శశాంక్ సాధించిన విజయం దేశ స్థాయిలో గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టిందని, పట్టుదల, కృషి ఉంటే సాధారణ కుటుంబం నుండి కూడా అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని యువతకు స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల వినోద, ఉప సర్పంచ్ కోల శ్రీనివాస్, చెప్యాలా మధుసూదన్ రావు, మధుమోహన్ రావు, ఛత్రపతి సేన సభ్యులు పల్లికొండ వెంకటేష్, ఉష్కమల్ల శేఖర్, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 22:**పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ పట్టణం సుగులంపల్లి గ్రామానికి చెందిన చొప్పరి భూమేష్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత చిన్నారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మమత--సంపత్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్, సదయ్య, రాజయ్య, తిరుపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణను సందర్శించిన ఏఎంఓ డి. వేణు



**మేడిపల్లి జూలై 22( మన ప్రజావాణి)** మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరివర్తనాత్మక తరగతి గదుల ద్వారా నాణ్యమైన అభ్యసనం అంశంపై నిర్వహిస్తున్న మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డి వేణు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న వినూత్న బోధనా పద్ధతులను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగు పరచాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్ కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహ రిస్తున్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మర్రిమడ్ల బీఎస్పీ నాయకులు..

**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జులై 2026:**కోనరావుపేట మండలంలోని మర్రిమడ్ల గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకులు అక్కనపెల్లి అశోక్, అక్కనపెల్లి అనిల్, కడకుంట్ల కమలాకర్, ధూంపేటపల్లి దశరథంలు బుధవారం బిఆర్ఎస్



పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరామని వారు తెలిపారు. పార్టీ పాటిష్టతకు తమ వంతు కృషి చేస్తామని, అన్నివేళలా సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు గోపు పరశురాము, రాజు, ప్రభాకర్ రావు, మ్యాకల శంకర్ తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం



**కోటగిరి/ప్రజావాణి:**-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మండల బిఆర్ఎస్ నాయకులు తేల్ల రవికుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కేటిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్తో ప్రారంభించి అనంతరం స్వీట్ల పంపిణీ,అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కోటగిరి మండలం పరిధిలోని వివిధ గ్రామాల లోని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాలలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించుకొని మండల కేంద్రానికి రావాలి అని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. మండల కేంద్రంలో ఉదయం 10:30 ని.లకు జన్మదిన వేడుకలు ప్రారంభమవుతాయ ని,అన్నదాన కార్యక్రమంలో బిఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు వల్లేపల్లి శ్రీనివాసరావు,మోరే కిషన్,శంకర్ గౌడ్, కప్ప సంతోష్,నజీర్,అరవింద్,జలాల్, తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలతోనే నేరాలకు చెక్

- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్



**జైపూర్ ,జూలై22,ప్రజావాణి:**నేరాల నియంత్రణతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం జైపూర్ ఏసీపీ కార్యాలయంలో సర్పంచులతో నిర్వహించిన సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. దొంగతనాలు, ప్రమాదాల దర్యాప్తులో సీసీ ఫుటేజ్ కీలక ఆధారంగా నిలుస్తోందని, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లలో వీటి ఏర్పాటుకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత, ప్రమాదరహిత జైపూర్‌ను నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్, ఎంపీఓ శ్రీపతి బాబురావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రేగులపల్లి, బెజ్జంకి క్రాసింగ్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుల ఎన్నిక



**బెజ్జంకి,జూలై 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా రేగులపల్లి, బెజ్జంకి క్రాసింగ్ గ్రామశాఖ అధ్యక్షులను మండలాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ప్రకటించారు.రేగులపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కొట్టె రాజు, బెజ్జంకి క్రాసింగ్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కళ్యెం పోచయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ నియమావళికి కట్టుబడి పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ నియమావళికి కట్టుబడి పని చేయాలని సూచించారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ నూతనంగా ఎన్నికైన గ్రామశాఖ అధ్యక్షులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేగులపల్లి సర్పంచ్ జంగిలి లక్ష్మీ తిరుపతి, బెజ్జంకి క్రాసింగ్ సర్పంచ్ గాజ రవళి శ్రీనివాస్, జీల లింగం, ప్రసాద్, తిరుపతి రెడ్డి, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, యూత్ అధ్యక్షుడు కర్రావుల సందీప్, బండి వేణు, సంగ రమేష్, గుండారం గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గరిష్ట ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

- మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరిక



**జైపూర్,జూలై22,ప్రజావాణి:**రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ గరిష్ట చిల్లర ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులను కొనుగోలు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారిణి శ్రీమతి ఇ. సురేఖ సూచించారు. బుధవారం జైపూర్ మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిణి సయ్యద్ ఖుదసియా గుల్రెజలతో కలిసి ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లోని నిల్వలు, రికార్డులు, ధరల బోర్డులను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడారు.ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ, రైతులు ఎరువులు కొనేటప్పుడు తప్పనిసరిగా కంప్యూటర్ బిల్లు తీసుకోవాలని, ఎంఆర్పి కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఇవ్వద్దని స్పష్టం చేశారు. డీలర్లు ఎవరైనా అదనపు ధర వసూలు చేసినా, లేదా ఎరువులతో పాటు ఇతర వస్తువులను బలవంతంగా అంటగట్టినా వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడితే 'ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, 1985' ప్రకారం డీలర్ల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో సమావేశం



**కోటగిరి/ప్రజావాణి:**-గ్రామాభివృద్ధి, మండల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో విష్ణు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు మాట్లాడుతూ.వర్షాకాలంలో ప్రజలకు సంభవించే ఆరోగ్య సమస్యలు,మౌలిక అవసరాలు, అత్యవసర పరిస్థితుల దృశ్య చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలకు అనుగుణం గా చర్యలు చేపట్టాలనీ సూచించారు.ఈ వారం నాటికి జిపిఎస్ఏపీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో గంగాధర్, ఎంపీవో కే.చందర్,ఏపీవో గంగారం, ఎంఏఓ రాజు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధన్ రాజ్,పిఆర్ ఏఈ నవదీప్ గౌడ్,విద్యుత్ ఏఈ బుచ్చిబాబు,ఆరోగ్య సూపర్వైజర్, అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ, మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం...!

- తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరపున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు.రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశంలో మర్రి శశిధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 22(ప్రజావాణి):**శేరిలింగంపల్లి నియోజకవర్గ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈ నెల 31వ తేదీలోగా ప్రజలందరూ గణన పత్రాలను పూర్తి చేసి బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ కన్వీనర్ మర్రి శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు.మియాపూర్‌లోని భూమి బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటివరకు శేరిలింగంపల్లి నియోజక వర్గంలో సుమారు 44 శాతం గణన పత్రాలు అధికారులకు అందజేసినట్లు తెలిపారు. దీనిలో బూత్ స్థాయి ఏజెంట్ల కృషి ప్రశంసనీయమని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర, జిల్లా నాయకులు, పోటీ చేసిన కార్పొరేటర్లు, పోటీ చేయాలనుకునే నాయకులు తమ తమ డివిజన్లలోని బూత్ స్థాయి ఏజెంట్లకు అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు



బూత్‌లలో నమోదై ఉంటే దరఖాస్తు--8 ద్వారా ఒకే బూత్‌లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల పేర్లను నమోదు చేయించాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ బూత్ స్థాయి అధికారులు స్వీకరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న వివరాలను సేకరించి పార్టీ నాయకత్వానికి



తెలియజేయాలని,బూత్ స్థాయి ఏజెంట్లు లేని కేంద్రాల్లో నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో జోన్--3 ఇంచార్జి ఇంద్రసేన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జులు, డివిజన్ నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్దులు ఉన్నత భవిష్యత్ కోసం తల్లికి వందనం..పథకం

- విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు కూటమి సర్కారు కట్టుబడి ఉంది
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే మహోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.ఈమేరకు నిమ్మాడ క్యాంపు కార్యాలయం నుండి బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం పేద కుటుంబాల విద్యార్థులకు వరంగా మారిందని మంత్రి అన్నారు. వరుసగా రెండో ఏడాది కూడా అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో కుటుంబానికి ఒక విద్యార్థికే పరిమితం చేసిన ఈ పథకాన్ని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఒక కుటుంబంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి అర్హ విద్యార్థికి రూ. 13 వేల చొప్పున తల్లి ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వరుసగా రెండో ఏడాది 67.47 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ. 10,120.78 కోట్లను ప్రభుత్వం జమ చేస్తుండటం చారిత్రాత్మక నిర్ణయమని మంత్రి పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయని తెలిపారు.విద్య అనేది పిల్లలకు అందించే అత్యంత విలువైన ఆస్తి అని, అలాంటి అమూల్యమైన సంపదను ప్రతి కుటుంబానికి చేరవేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం




పనిచేస్తోందన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాలపై విద్యాభారాన్ని తగ్గిస్తూ, ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.'తల్లికి వందనం' పథకం లబ్ధి పొందుతున్న తల్లులందరికీ, విద్యార్థులందరికీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యా రంగాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.






# గణితం భయం కాదు... భావనల పండుగ

- పరివర్తనాత్మక బోధనతో విద్యార్థుల్లో గణిత నైపుణ్యాల వికాసం
- సిద్ధిపేట డైట్‌లో గణిత ఉపాధ్యాయుల సేవాకాల సమగ్ర శిక్షణ కార్యక్రమం

**సిద్ధిపేట, జూలై 22:** గణితం అనేది కేవలం సంఖ్యలు, సూత్రాలు, లెక్కల సమాహారం మాత్రమే కాదని, అది విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక దృక్పథం, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే శక్తివంతమైన సాధనమని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, కోర్స్ డైరెక్టర్ కరీమొద్దీన్ పేర్కొన్నారు. విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకునే వాతావరణాన్ని ఉపాధ్యాయులే సృష్టించగలరని చెప్పారు. అందుకు ఉపాధ్యాయులు కాలానుగుణంగా తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం అత్యంత అవసరమని అన్నారు. సిద్ధిపేటలోని ఉపాధ్యాయ శిక్షణ పరిశోధన కేంద్రం(టీటీఆర్సీ)లో నిర్వహించిన "గణిత ఉపాధ్యాయుల సేవాకాల సమగ్ర శిక్షణ కార్యక్రమం -- పరివర్తనాత్మక తరగతి గది బోధనా పద్ధతుల ద్వారా నాణ్యమైన అభ్యాసం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కరీమొద్దీన్ మాట్లాడుతూ విద్యా రంగంలో చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బోధనా విధానాల్లో సృజనాత్మకతను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, వినూత్న పద్ధతులను మేళవించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను కంఠస్థం చేయడం కాకుండా వాటి వెనుక ఉన్న భావనలను అర్థం చేసుకుని నిజ జీవిత పరిస్థితుల్లో వాటిని అన్వయించ గలిగే స్థాయికి చేరుకోవడమే నాణ్యమైన విద్య



లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత తరగతి గదుల్లో గణిత బోధనను మరింత జీవంతో నింపేందుకు కార్యకలాపాల ఆధారిత అభ్యాసం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, సమూహ చర్చలు, సమస్యా పరిష్కార పద్ధతులు, డిజిటల్ సాధనాల వినియోగం వంటి అంశాలను సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నించేలా, ఆలోచించేలా, పరిశోధించేలా చేసే బోధనే నిజమైన బోధన అని పేర్కొన్నారు. ఈ శిక్షణలో గణిత బోధనలో ఎదురవుతున్న సవాళ్లు, అభ్యాస ఫలితాల సాధన, భావనల స్పష్టీకరణ, నిరంతర సమగ్ర మూల్యాంకనం, విద్యార్థుల అభ్యాస లోపాల గుర్తింపు, వాటి నివారణకు అనుసరించాల్సిన వ్యూహాలు, సాంకేతిక ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వినియోగం, గణితాన్ని రోజువారీ జీవితంతో అనుసంధానించే పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. శిక్షణలో భాగంగా తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచే అనేక వినూత్న బోధనా నమూనాలను ప్రదర్శించారు. గణితాన్ని ఆటల రూపంలో,కథల రూపంలో, కార్యకలాపాల రూపంలో బోధించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని రిసోర్స్ పర్సన్లు వివరించారు. విద్యార్థుల అభ్యాసాన్ని అంచనా వేయడంలో సంప్రదాయ పరీక్షలతో పాటు ప్రత్యామ్నాయ



మూల్యాంకన పద్ధతులను కూడా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంటేరు సత్యనారాయణ రెడ్డి, ఇటిక్యాల శ్రీనివాస్, పన్యాల అశోక్ రెడ్డి, సుభాష్ చంద్రారెడ్డి, ఎర్ర భాస్కర్, పయ్యావుల వెంకటేశ్వర్, నోముల చంద్రారెడ్డి, సతీశ్ కుమార్, జీవన్ తదితరులు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించి గణిత బోధనలో ఆధునిక విధానాలు, భావనాత్మక అభ్యాసం, అభ్యాస ఫలితాల ఆధారిత ప్రణాళిక, విద్యార్థి కేంద్రిత బోధన, సాంకేతికత వినియోగం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి హాజరైన గణిత ఉపాధ్యాయులు శిక్షణలో చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడం, అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, గణితాన్ని సులభతరం చేయడం కోసం ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని గణిత ఉపాధ్యాయులు మల్లోజ్వల చంద్రశేఖర శర్మ, మేఘమాల,చంటిబాబు, అభిప్రాయపడ్డారు."ఉపాధ్యాయుడు మారితే తరగతి గది మారుతుంది..తరగతి గది మారితే విద్యార్థి మారుతాడు... విద్యార్థి మారితే సమాజం మారుతుంది" అనే సందేశంతో ముగిసిన ఈ శిక్షణ కార్యక్రమం, జిల్లాలో గణిత బోధన నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఒక కీలక అడుగుగా నిలిచింది.

# "సర్" ప్రక్రియపై అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ సమీక్ష సమావేశం

- ఆగస్టు 3లోపు ప్రతి అర్హుడూ ఓటు నమోదు చేసుకోవాలి:



**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా పూర్తి చేయడమే లక్ష్యంగా ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్డీఓ కే.ఎస్.బి. కుమారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం పొడిగించిన 10 రోజుల గడువు ఆగస్టు 3తో ముగియనున్నందున, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని కోరారు.వేములవాడ నియోజకవర్గంలో మొత్తం 2,29,132 మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,94,433 మంది నమోదు చేసుకోగా, 84.86 శాతం నమోదు పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు "సర్" ప్రక్రియను సంపూర్ణంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు పొలాస నరేందర్, మైలారం రాము, పిన్నింటి హన్మాండ్లు, చింతలకోటి రామస్వామి గౌడ్, శ్రావణ్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషం

- ఆసుపత్రుల్లోని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి.
- ర్యాలీలో గల్లంతైన వారిని త్వరగా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించాలి.
- నీట్" అక్రమాల వలన ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి.



**తొర్రూరు జూలై 22(ప్రజావాణి)** దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, లోపభూయిష్టమైన "నీట్" తదితర పోటీ పరీక్షల నిర్వహణ లాంటి సమస్యలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ఈ ఘటణకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ విద్యార్థులు సంఘ విద్రోహశక్తులు కాదని, అభివృద్ధి నిరోధకులు కాదని, అలజడులు, కల్లోలాలను సృష్టించే అరాచక శక్తులు కాదని, లా అండ్ ఆర్డర్ కు, శాంతి భద్రతలకు భంగం కలిగించేవారు కాదని నిరుద్యోగులు, విద్యార్థులు తమ భవిష్యత్తు భద్రత కోసం ధన మాన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, వ్యయ ప్రయాసలతో చెమటోడ్చి ప్రిపేర్ అయ్యే పోటీ పరీక్షలలో జరుగుతున్న అక్రమాలపై తమ ఆవేదనలను ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతో వేలాది మంది విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా, సంయమనంతో ర్యాలీలో పాల్గొని నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయించడం ఎంతవరకు సమంజసమని దొనికెన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ పార్టీల ప్రేరణతోనో, అదృశ్య శక్తుల ప్రభావంతోనో, మరే ఇతర సంఘాల, సంస్థల ప్రలోభాలకు లోనయ్యో, ఏ ఇతర నాయకుల ప్రోత్సాహంతోనో ఆ విద్యార్థులు ర్యాలీకి, నిరసనకు రాలేదని ఎవరికి వారే వారి వారి సొంత ఖర్చులతో వచ్చి నిరసన ర్యాలీలో కలిశారని దీనిని రాజకీయ కోణంలో చూడకుండా మానవతా దృక్పథంతో చూసి ఆ నిరుద్యోగులు, విద్యార్థుల న్యాయమైన సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని దొనికెన కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారులాఠీలతో కొడుతుంటే "కొట్టండి సార్ కొట్టండి, మమ్మల్ని కొట్టండి సార్" అని పరిగెత్తకుండా నిలబడి దెబ్బలు తిన్నారంటే, ఆ విద్యార్థులు ఎంత ఆవేదనతో ఉన్నారో ఆలోచించాల్సింది పోయి, మానవత్వాన్ని మరచి విచక్షణ లేకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టడం చాలా దారుణమని దొనికెన వాపోయారు. ర్యాలీలో తగిలిన బలమైన దెబ్బలకు తీవ్రంగా గాయపడిన ఎంతో మంది విద్యార్థులు ఢిల్లీలోని పలు ఆసుపత్రుల్లో చేరే పరిస్థితి రావడం బాధాకరమని, ఇంకెంతో మంది ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు కనిపించకుండా పోవడం ఆందోళన కలిగిస్తోందని దొనికెన ఆవేదన వ్యక్తంచేశారు. మన దేశంలో దాదాపు 50 శాతానికి పైగా ఉన్న యువతకు సరియైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించక పోవడం వల్ల యువశక్తి నిరుపయోగం అవుతున్నదని దాంతో దేశం అభివృద్ధి చెందలేకపోతున్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున నీట్ పరీక్ష పత్రం లీకేజీ సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, పోలీస్ దాడిలో మరణించిన, గాయపడిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ప్రజాసంఘాల డిమాండ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 22, ప్రజావాణి:** నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసుల చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో ఎన్ టి ఏ ను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. శాంతియుత నిరసనకారులపై టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, రబ్బర్ బుల్లెట్లను ఉపయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని విమర్శించారు. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలు, పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని పేర్కొన్నారు. డిమాండ్లను పట్టించుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, నాయకులు అఖిల్, మహేందర్, రణధీర్, మనోజ్, సాయి కిరణ్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే జి నెం 25 ను సవరించాలి

- మధ్యాహ్న భోజన విరామ సమయంలో...!
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల నిరసన
- ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని
- టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్



**వీర్నపల్లి జూలై 22 ప్రజావాణి:** ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అందుకోసం ప్రభుత్వం జీవో నెంబర్ 25 (జి.ఓ నెం 25) ను వెంటనే సవరించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి సీహెచ్. రాజశేఖర్ డిమాండ్ చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ (ఇన్-సర్వీస్ ట్రేయినింగ్) కార్యక్రమంలో భాగంగా, మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీహెచ్. రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు 20 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు,21 నుండి 40 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు,41 నుండి 60 మంది విద్యార్థులకు ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు,60 దాటిన విద్యార్థులకు ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయునితో పాటు ప్రత్యేక ప్రధానోపాధ్యాయుడు (హెచ్ ఎం) 80 కి పైగా విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక టీచర్‌తో పాటు ప్రధానోపాధ్యాయుడు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు (పి ఇ టి) ని నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో వెంటనే నూతన ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి. పాఠశాలల్లో అవసరమైన చోట విద్యా వాలంటీర్లను తక్షణమే నియమించాలనీ పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు గజన్, అనిత, కావేరి, సంగీత, మనోజ్, అనిల్ మరియు శిక్షణలో పాల్గొంటున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొనింటి మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై :22** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు , ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలంగాణ రాష్ట్ర డీజీపీ C.V ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక విస్తరణ, ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తక్షణమే అప్‌గ్రేడ్ చేయడంతో పాటు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. జహీరాబాద్ పట్టణ జనాభా లక్షకు పైగా చేరుకోవడం, ఇటీవల ఐదు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం, పట్టణ పరిసర ప్రాంతాల్లో అనేక చిన్న, పెద్ద పరిశ్రమలు ఏర్పడటంతో వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు ఇక్కడ నివసిస్తూ ఉపాధి పొందుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, వేగవంతమైన పోలీసింగ్ అందించాలంటే పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రత, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా డీజీపీని కోరారు. ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు.

# తల్లి జన్మనిస్తుంది.. హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది...

- బెల్టు రక్షణ..యమ ధర్మరాజు శిక్షణ.
- జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సులు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 22** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్య క్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమాల్లో పోలీసులు , వాహన దారులు,విద్యార్థులు , ఆటో డ్రైవర్లు ,ఆర్టీసీ డ్రైవర్లు , వ్యాపారులు , ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్య తను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహన దారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలిని, మద్యం సేవించి వాహనాలు నడప కూడదని , డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగిం చకూడదని , అతివేగాన్ని నివారించాలని , ట్రాఫిక్ నియమాలు , సిగ్నళ్లను తప్పని సరిగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో కీలక మని ,ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పలువురికి పోలీసులు అవగాహన కల్పించారు.ప్రజలందరూ బాధ్యతా యుతమైన రహదారి వినియోగదారులుగా వ్యవహరిస్తూ , రోడ్డు భద్రతకు సహకరించాలని అవగాహన కార్యక్రమ వివరాలను తమ కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులకు ,బంధుమిత్రుల వరకు విస్తరించాలని యాదాద్రి భువనగిరి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దానయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కే పార్థ సారథి

- చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఐదు లక్షలు సహాయము చేసినా మంత్రి





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఇటీవల పలాసలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గొర్రెల కాపరి దుబ్బ దానయ్య కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ,అలగే ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాలం అశోక్ లు కలిసి పరామర్శించిన పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు ..ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన దానయ్య చావుకు కారణము అయన మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు ను నేరాన్ని నుంచి తప్పించి మరో అమాయకుడుని నేరస్తుడు గా చేసి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నట్లు అని మంత్రి కొలుసు పార్థ సారథి స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష ఉన్నారు ..

# ఘనంగా మాచనపల్లి గ్రామంలో మారెమ్మ తల్లికి ఆషాఢ బోనాలు

- భక్తి వెల్లువమారెమ్మ తల్లికి సమర్పణ సంప్రదాయబద్ధంగా కులదైవ ఆరాధన
- కోడి పిల్లలు మేకపోతు లతో మొక్కులు తీర్చుకున్న కుమ్మరి కులస్తులు





**జమ్మికుంట జూలై 22 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించు కుని కుమ్మరి కులస్తులు తమ కులదైవమైన మారెమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయిన ఈ వేడుకల్లో మహిళలు పురుషులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుతెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకుని కుమ్మరి కులస్తులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా మారెమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల భక్తి గీతాలు జై మారెమ్మ నినాదాల నడుమ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది మొక్కులు పెట్టుకున్న భక్తులు తమ కోరికలు నెరవేరిన సందర్భంగా సంప్రదాయం ప్రకారం కోడి పిల్లలు మేకపోతులతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలకు సుఖశాంతులు సమృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారుఈ కార్యక్రమాన్ని గ్రామ కుల పెద్ద మర్రిపెల్లి రాజయ్య ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారుఈ వేడుకల్లో సముద్రాల ఐలయ్య ఇటికాల సదానందం ఇటికాల రవి కుటుంబ సభ్యులతో పాటు కుమ్మరి కుల పెద్దలు మహిళలు యువకులు గ్రామస్థులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# డిల్లీలో విద్యార్థుల పై దాడిని ఖండిస్తున్నాం.

- సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్.



**రాయపోల్ జూలై 22 (ప్రజావాణి)** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ పై వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న నిరుద్యోగ యువత, ప్రజాస్వామ్యవాదులు, కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జి ఘటనను ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తున్నా మని ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుంటున్న వారిపై బలప్రయోగానికి పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె అన్నారు. ప్రజల గొంతును లాఠీలతో అణచివేయడం కంటే, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు ముందుకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, శాంతియుత నిరసనలను గౌరవించడం పాలకుల కర్తవ్యమని ఆమె స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం, అవసరమైన నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వినడం, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# వర్షాల నేపథ్యంలో నీటి నిల్వ ప్రాంతాల పరిశీలన





**మేడిపల్లి జూలై 22( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ,10వ డివిజన్ మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రాంతాల్లో వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాలు,వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించేందుకు జోనల్ కమిషనర్ రాధికా గుప్తా,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ,హైడ్రా ఇన్స్పెక్టర్ మోహన్ తో కలిసి 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి వివిధ ప్రాంతాలను సందర్శించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచడం, డ్రైనేజీలను శుభ్రపరచడం,సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా వాటర్ లాగింగ్ సమస్యను నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఈ సాయినాథ్ గౌడ్,ఎఈ సాయి కిరణ్, తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదులో బిఎల్వోల పాత్ర అభినందనీయం



**రాయికల్: జులై 22 (ప్రజావాణి)** రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 12,14 బిఎల్ వో లు బియ్యని సుజాత, అనురాధ ఎన్నికల సంఘం చేపట్టిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తిచేసిన సందర్భంగా వారిని బుధవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, గ్రామ సర్పంచ్ మీనుగు గంగు-అంజయ్య లు శాలువాలతో ఘనంగా సన్మానించి రూ. 2000 ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం, సమయపాలన, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలు సేకరించి, అవసరమైన పత్రాలు పరిశీలించి ఓటర్ జాబితా సవరణలో 100 శాతం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మిగతా బిఎల్వోలు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తునికి రంజిత్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, జిపివో దశ కుమార్, కారోబార్ రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తన్నపేట వద్ద మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం

- బైక్, ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు



**బెజ్జంకి, జూలై 22 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ముత్తన్నపేట స్టేజ్ సమీపంలోని కల్వర్టు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, దాచారం గ్రామానికి చెందిన కనగండ్ల పోషయ్య టీవీఎస్ ఎక్స్ఎల్ మోటార్ సైకిల్‌పై బెజ్జంకి నుంచి దాచారం వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన మారుతి ఎర్టిగా కారు (ఏపీ 07 డీకే 0796) అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. కారును పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన రామగిరి అగ్ని (27) నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదంలో పోషయ్యకు తల, నడుము, కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం అదుపు తప్పిన కారు ముందుకు వెళ్లి బజాజ్ ఆటో (టీజీ 36టీ 2949)ను కూడా ఢీకొట్టింది. ఆటో డ్రైవర్ గంగుల ఐలయ్యకు కుడి చేయి, కుడి తొడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దాచారం గ్రామానికి చెందిన కనగండ్ల తిరుపతి (37) ఫిర్యాదు మేరకు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు బెజ్జంకి ఎస్సై తిరుపతి తెలిపారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించిన పర్యాటక శాఖ అధికారులు.





**ప్రజావాణి మఠంపల్లి జూలై 22.** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రమునకు పర్యాటక ప్రాంతముగా అభివృద్ధి కొరకు 13 కోట్లు మంజూరూ చేస్తూ తెలంగాణ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయుట జరిగింది. ఈ విషయమై ఉపేందర్ రెడ్డి ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ పర్యాటక శాఖ వారు మట్టపల్లి మహాక్షేత్రమునకు విచ్చేసి పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా వివిధ నిర్మాణములు చేయుటకు స్థల పరిశీలన చేశారు. అనంతరం దేవస్థాన అనువంశక ధర్మకర్తలు, మట్టపల్లి గ్రామ సర్పంచ్ సూచనలు, సలహాలు తీసుకున్నారు. తదుపరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు వేదమంత్రములతో ఆశీర్వచనము చేసిన తదుపరి దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ లు శేషవస్త్రముతో సత్కరించారు.

# 25 ఏళ్ల భూ వివాదానికి పోలీసుల చొరవతో ముగింపు.



**రాయపోల్, జూలై 22(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ముంగజీపల్లి గ్రామంలో గత 25 ఏళ్లుగా కొనసాగుతున్న భూ వివాదానికి పోలీసుల చొరవతో పరిష్కారం లభించింది. బుధవారం తోగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ మానస, గ్రామ సర్పంచ్ ఆసియా ఇక్బాల్ ఆధ్వర్యంలో ఇరుపక్షాలను గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి, గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు నిర్వహించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చి వివాదాన్ని పరిష్కరించారు. ఈ సందర్భంగా పట్టాదారులు కొత్త రాజేశ్వరరావు, కొత్త భాస్కర్, కొత్త సతీష్, కొత్త కిష్టయ్య, కొత్త శ్యామ్‌రావు పోలీసు అధికారులు, సర్పంచ్, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తాతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి.. రైతు కన్నీరుమున్నీరు



**దేవరకొండ ప్రజావాణి, గుడిపల్లి, జూలై 22:** గుడిపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు పాడి ఆవు మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన రైతు సామనూరి నరసరాజు తన పాడి పశువులను తోలుకొని వస్తుండగా, గ్రామంలోని పాత బజారు వద్ద ఇటీవల గాలిదుమారానికి తెగిపడి నేలపై పడిన విద్యుత్ తీగను గమనించకపోవడంతో, ఆ తీగను తాకిన ఆవుకు ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు మృతి చెందడంతో రైతు సామనూరి నరసరాజు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పాడి పశువే తన జీవనాధారమని, ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించి, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే మృతి చెందిన పాడి ఆవుకు తగిన పరిహారం అందించి రైతును ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# అన్నదాతలు నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి

- ఓసీ జేఏసీ రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మహిళా అధ్యక్షురాలు ప్రభావతిరెడ్డి డిమాండ్



**జమ్మికుంట జూలై 22 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్రంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అన్నదాతలు నిరుద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతిరెడ్డి డిమాండ్ చేశారు బుధవారం ప్రభావతిరెడ్డి మాట్లాడుతూసాగునీటి కొరత ఎరువులు విత్తనాల లభ్యత పంటలకు గిట్టుబాటు ధర విద్యుత్ అంతరాయం లాంటి సమస్యలతో దేశానికి వెన్నెముకైన అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుకరువుతో రైతులు అల్లాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు రైతాంగంపై ఉన్న రుణభారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు అవసరమైన అన్ని ప్రభుత్వ సహాయ పథకాలను సకాలంలో అందించాలనిఅన్నారుపంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని రైతాంగ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యువతకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని అండగా ఉంటామనిఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లు గడుస్తున్నా కేవలం 26వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. 2లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను కూడా చెల్లించడం లేదన్నారు నిరుద్యోగ భృతి హామీని అటకెక్కించారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నిరుద్యోగుల విద్యార్థుల ఫీజురియంబర్స్మెంట్ సమస్యలను పరిష్కరించాలని ఓసీ జేఏసీ తరుపున ప్రభావతిరెడ్డి డిమాండ్ చేశారు మహిళా సాధికారత భద్రత ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్ని రంగాల్లోనూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేని పక్షంలో మహిళలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తాం
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీం పాషా







**ప్రజావాణి //షాబాద్, జూలై 22** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే)నిరంతరం కృషి చేస్తుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే సంయుక్త విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా)సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు వీడి ఒకే తాటిపైకి వచ్చి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీం పాషా మాట్లాడుతూ ... మండల స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారంపై త్వరలో జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు నమోదైతే యూనియన్ తీవ్రంగా స్పందించి, లీగల్

# రాయపోల్ మండలంలో ఎల్‌నినోపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

- గజ్వేల్ ఏడిఎ బాబు నాయక్





**రాయపోల్, 22జూలై(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లారాయపోల్ మండలంలోని వడ్డేపల్లి, రాంసాగర్, ముంగిసపల్లి, యెల్కల్ గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాబు నాయక్ హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ వానాకాలంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలను మూడు బృందాలుగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏపీఓ శ్రీ జనార్ధన్ తమ తమ బృందాలతో గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ నీటి పొదుపు చర్యలు చేపట్టి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆర్థిక నష్టాలను నివారించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు...

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



**ప్రజావాణి మఠంపల్లి జూలై 22.** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో, రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. రాజకీయ కక్షసాధింపుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అక్రమ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి ప్రతిపక్షాలపై వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, కలగొట్ల కోటిరెడ్డి, నక్కగూడెం సర్పంచ్ గుగులోతు లచ్చ శీను, తమ్మవరం సర్పంచ్ కరణం హనుమయ్య, శోభనాద్రి గూడెం సర్పంచ్ విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం సర్పంచ్ మాలావత్ శారద సామ్యు, ఉప సర్పంచ్లు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజశేఖర్ రెడ్డి, బాణావత్ ఆంజనేయులు, జిల్లా & మండల కాంగ్రెస్ నాయకులు దొర్నల గోవిందరెడ్డి, తోట అంజయ్య, శంకరాచారి, నరాల వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, బత్తుల సైదిరెడ్డి, చింతపల్లి సైదులు, నాగులు, గోవిందరెడ్డి, మునాఫ్, కన్నా హనుమంతరావు, హనిమిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సురేందర్, గంధం చంద్రయ్య, గుడిస వెంకటరెడ్డి, దొండపాటి వెంకటరెడ్డి, యోగానందరెడ్డి, రాజు, దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, నాగార్జునరెడ్డి, పరిమి రాంబ్రహ్మం, ధీరవత్ ప్రసాద్, భూక్య బాల, భూక్య రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్వరావుపేట అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే జారే సమీక్షా సమావేశం



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, జూలై 22:** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వరావుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల (All Departments) అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల ప్రస్తుత పరిస్థితిపై శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ఫలాలు ప్రజలకు సత్వరమే అందేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటికి త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యకమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలు పరిష్కరించాలి:

- సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య వినతి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 22** సికింద్రాబాద్,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య బుధవారం సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే) ప్రధాన కార్యాలయంలో రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను కలిసి నాచారం, మౌళాలి, పెద్దపల్లి ప్రాంతాలకు సంబంధించిన పలు కీలక రైల్వే సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ వినతులను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని



సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు.ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ప్రధాన విజ్ఞప్తులు పెద్దపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న



అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని పేర్కొంటూ, వాటిని వేగంగా పూర్తి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.నాచారం, మౌళాలి, పెద్దపల్లి ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర రైల్వే సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రైల్వే అధికారులు, సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనరసింహ స్వామి గిరిప్రదక్షిణ

- ధర్మగ్రంథాలతో గోవింద నామాలతో భక్తజనం

**రాయికల్: జూలై 22 (ప్రజావాణి)** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని నక్కలగుట్టపై స్వయంభూగా వెలసి భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అవతార తిరునక్షత్రం సందర్భంగా బుధవారం భక్తులు గోవింద నామాలతో, జై శ్రీరామ్ నినాదాలతో గిరిప్రదక్షిణ చేశారు.గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్, భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి గుట్ట చుట్టూ రెండవ గిరిప్రదక్షిణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణాచార్యులు, కాకుస్తం వెంకటకృష్ణమాచార్యులు



మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెల స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటున్నాడని అన్నారు.గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభం నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం రావడంతో దేవుడి అనుగ్రహంతో తేదీ: 25/06/2026 న పరాభవ నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు.వచ్చే ఆగస్టు-19 బుధవారం స్వాతి నక్షత్రం సందర్భంగా మూడవ గిరిప్రదక్షిణ కలదని, కావున భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు.

# నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

- విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ షాద్‌నగర్‌లో నిరసన ర్యాలీ
- విద్యార్థుల సమస్యలకు లాఠీచార్జ్ సమాధానం కాదు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**షాద్ నగర్ ప్రజావాణి జూలై 22:**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకేజీలపై బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలకు వారు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి



విరుద్ధమని అన్నారు. ఘటనల్లో గాయపడిన విద్యార్థులు, నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసు బలప్రయోగానికి పాల్పడటం బాధాకరమని విమర్శించారు. యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కోరడం నేరం కాదని స్పష్టం చేశారు.ఢిల్లీలో జరిగిన ఘటనలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని, అనవసరంగా లేదా మితిమీరిన బలప్రయోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, నిరసనకారుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రశ్నలకు లాఠీచార్జ్ సమాధానం కాదని, ప్రభుత్వం మౌనం వీడి వారి సందేహాలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి. వెంకటయ్య, ఎం. నరసింహులు, ఎం. తిరుమలయ్య, కె. రవీంద్రనాథ్, వి. శ్రీకాంత్, పవన్ చౌహాన్, టీ. కరుణాకర్, జి. శివారెడ్డి, కే. వెంకటయ్య, బి. సత్యం, జె. లక్ష్మీదేవమ్మ, వలిగే కృష్ణ, చంద్రశేఖర్, ఎల్. రాములు, శ్రీను నాయక్, నక్క బాలరాజ్, అర్జునప్ప, ఎం. జనార్ధన్, ఉపాధ్యాయులు మంజుల, కవిత, సీఐటీయూ రాజు, శీను నాయక్, పరంజ్యోతి, గొర్ల రామ, బీశ్వ కృష్ణయ్య, శేఖర్ గౌడ్, ఎస్ఎఫ్ఐ శివ తదితరులతో పాటు వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# అరటి పండ్లు అమ్ముకునే వ్యాపారస్తులతోటి సమావేశం

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ జి మల్లికార్జున స్వామి

**జమ్మికుంట జూలై 22 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు టిఫిన్ సెంటర్లు టీ స్టాళ్లు బజ్జీ బండ్లు తోపుడు బండ్ల నిర్వాహకులతో పాత మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి మల్లికార్జున స్వామి పాల్గొన్నారుఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్లు ఇవ్వకూడదని ఆకులు లేదా



పర్యావరణహిత పాత్రల్లో మాత్రమే ఆహారాన్ని అందించాలని సూచించారు టీ స్టాళ్లలో టీని గాజు లేదా స్టీల్ గ్లాసుల్లో మాత్రమే అందించాలని తెలిపారుప్లాస్టిక్ ప్లేట్లు ప్లాస్టిక్ గ్లాసులు లేదా ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే రూ.1,000 నుంచి రూ.2,000 వరకు జరిమానా విధించడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుఅదేవిధంగా బజ్జీ బండ్ల నిర్వాహకులు మెయిన్ రోడ్డుపై ఉన్న వైట్ లైన్ దాటకుండా తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వ్యాపారం నిర్వహించాలని సూచించారు దుకాణాల




ఎదురుగా బండ్లు నిర్వహించుకున్నప్పుడు సంబంధిత యజమానులకు ఎలాంటి కిరాయి చెల్లించవద్దని తెలిపారుహోటల్ యజమానులు బజ్జీ బండ్లు తోపుడు బండ్ల నిర్వాహకులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వినియోగదారులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని కమిషనర్ సూచించారుఈ సమావేశంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ రమేష్ జవాన్లు హోటల్ యజమానులు బజ్జీ బండ్ల నిర్వాహకులు తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో ఈ నెల 24న బీఆర్ఎస్ మహాధర్నా

- రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్, కరెంటు కోతల నివారణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం -- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ప్రజావాణి, జూలై 22:** రాష్ట్రంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నిరంతరం 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని, కరెంటు కోతలను పూర్తిగా నిలిపివేయాలని కోరారు. రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విరమించుకుని వ్యవసాయ రంగానికి అండగా నిలవాలని అన్నారు.రైతుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, విద్యుత్ సరఫరా వంటి ప్రధాన అంశాలపై ప్రభుత్వ దృష్టి సారింపజేయడమే మహాధర్నా లక్ష్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మహాధర్నా ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లిలో జరుగుతుందని, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.



# జన్నారం మండలంలో మహిళల భద్రతకు ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి -- ప్రజల విజ్ఞప్తి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం:**జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా: జన్నారం మండలంలోని గ్రామాల్లో సాయంత్రం వేళలు మరియు రాత్రి సమయంలో మహిళలు, కళాశాల విద్యార్థినులు, ఉద్యోగినులు రోడ్లపై సంచరించడానికి భయపడే పరిస్థితులు నెలకొన్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాలేజీలు, పాఠశాలలు లేదా ఇతర పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న ఆడపిల్లలను కొందరు అసాంఘిక వ్యక్తులు వేధింపులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పలువురు విద్యార్థినులు స్వయంగా ఇంటికి చేరుకోవడానికి భయపడి, తల్లిదండ్రులను పిలిపించుకుని ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు జన్నారం మండలంలోని అన్ని గ్రామాలు, ప్రధాన రహదారులు, బస్ స్టాప్‌లు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పెట్రోలింగ్‌ను మరింత వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా కళాశాలలు విడిచే సమయం నుంచి మహిళలు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వరకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.రోడ్లపై అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను విచారించి, మహిళలను వేధించే రౌడీషీటర్లు, మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులు, ఇతర అసాంఘిక శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మహిళలను వేధింపులకు గురిచేసే వారిని వెంటనే అదుపులోకి తీసుకుని, అవసరమైతే కౌన్సెలింగ్ నిర్వహించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు ప్రధాన కూడళ్లు, బస్ స్టాప్‌లు, విద్యాసంస్థల పరిసరాలు, గ్రామీణ రహదారులపై నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. దీంతో మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు దొంగతనాలు, ఈవ్‌టీజింగ్, ఇతర నేరాలను కూడా సమర్థంగా అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు.మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి జన్నారం మండలంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు పెట్రోలింగ్‌ను కట్టుదిట్టం చేసి మహిళలు సురక్షితంగా ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు పోలీసు శాఖను కోరుతున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

- సిడిపిఓ జయప్రద ఆకస్మిక తనిఖీ





**రాయికల్: జూలై 22 (ప్రజావాణి)** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగిత్యాల పరిధిలోని రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని చెర్లకొండాపూర్, ఇటిక్యాల గ్రామాలలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాజెక్ట్ సిడిపిఓ జయప్రద ఆకస్మిక తనిఖీ చేశారు.ఇటిక్యాల 1వ, 5వ సెంటర్లలో అన్నప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. 2, 3, 4వ సెంటర్లలో పరిసరాల పరిశుభ్రత, పైపులైన్ వాటర్, విద్యుత్ మీటర్లను పరిశీలించారు. అన్ని సెంటర్లలో మౌలిక వసతులు కల్పించేందుకు గాను సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మమత, అనూహ్య, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సఫియా,సుజాత, అనురాధ, రమ్య, సువర్ణ, సహారా, బుజ్జమ్మ, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండలంలో సీయం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు ఆర్థిక ఊరట నింపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారి విశేష కృషి



**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ , జూలై 22:**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం దమ్మపేట మండల కేంద్రంలో మరియు లింగాలపల్లి గ్రామంలో పలువురు అనారోగ్య బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు తన చేతుల మీదుగా అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సాయంతో పాటు నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సంక్షేమ సహాయం త్వరితగతిన అందేలా వారు నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు, అత్యవసర వైద్య పరిస్థితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి,రాంబాబు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ లోని హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు.

**ప్రజావాణి మఠంపల్లి జూలై 22.** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పురపాలక సంఘం పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లలో బుధవారం ఆహార నాణ్యత, పరిశుభ్రతపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యుల సూచనల మేరకు కమిషనర్ ఆదేశాలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హోటళ్ల వంటగదులు, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో లోపాలు గుర్తించిన మూడు హోటళ్లకు మొత్తం రూ.6,000 జరిమానా విధించారు.
వారాహి ధాబా -- రూ.3,000
దుర్గాభవాని ధాబా -- రూ.2,000
అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్ -- రూ.1,000
పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.





# తొండం లేని వినాయకుడు- ప్రపంచంలోనే ఏకైక నరముఖ బాల గణపతి ఆలయం ఇదే!



సాధారణంగా వినాయకుని స్వరూపం అనగానే చిన్న చిన్న కళ్లు, పెద్ద చెవులు, అతి పెద్ద బొజ్జ, తొండంతో కూడిన స్వరూపం మన కళ్ల ముందు కదలాడుతుంది. సాధారణంగా గజముఖం తో దర్శనమిచ్చే దర్శనమిచ్చే వినాయకుడు ఒకచోట మాత్రం మనవాకారంలో దర్శనమివ్వడం విశేషం, అది కూడా తొండం లేకుండా! ఈ ప్రత్యేకమైన గణపతి ఆకారం ప్రపంచంలో మరెక్కడా ఉండదు.నరముఖ వినాయక ఆలయం ఎక్కడ ఉంది?మానవుని ముఖంతో తొండం లేకుండా ఉండే ఆది గణపతి ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిలతర్పణపురి గ్రామంలో ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉంది. ఈ దేవాలయంలో మానవ రూపంలో వినాయకుడు దర్శనమిస్తాడు. ఈ గుడి తొండం లేని ఏకైక దేవాలయంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. మానవ రూపంలో కనిపించే ఈ దేవుడిని 'నర ముఖ' గణపతిగా పిలుస్తారు. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు ముక్తీశ్వరర్?గా స్వర్ణవల్లి సమేతుడై వెలసి ఉన్నాడు.

తిలతర్పణపురి పేరు ఇలా వచ్చింది

పూర్వం శ్రీరాముడు దశరథ మహారాజు మరణానంతరం భారతదేశమంతా తిరిగి ఎన్నో చోట్ల పిండాలు పెట్టినప్పటికీ తన తండ్రికి ముక్తి లభించకపోవడంతో శివుని ప్రార్థించగా పరమశివుడు ఇక్కడ ఉన్న కొలనులో స్నానం చేసి తన తండ్రికి పితృ తర్పణాలు వదిలి పెట్టమని చెప్పినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు తర్పణాలు విడిచిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రాన్ని "తిలతర్పణపురి" అంటారు. తిలలు అంటే నువ్వులు, తర్పణాలు అంటే నీటిని విడిచి పెట్టడం, పురి అంటే స్థలం. శ్రీరాముడు తన పితృదేవతలకు సద్గతులు కల్పించడం కోసం నువ్వుల నీటిని విడిచి పెట్టిన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి తిల తర్పణపురి అని పేరు వచ్చింది.లింగాలుగా మారిన శ్రీరాముని పూర్వీకులు

తిలతర్పణపురిలో రాములవారు తన తండ్రి అయిన దశరథునికి నాలుగు పిండాలు పెట్టగా ఆ వంశంలోని వారు లింగాల రూపంలో మారటం జరిగిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందువల్ల ఈ ఊరిని తిలతర్పణపురిగా వ్యవహరించసాగారు.

పవిత్ర ధామంఈ ఆలయం ముఖ్యంగా భారతదేశంలోనే 7 మోక్ష ధామాలుగా భావించే కాశీ, రామేశ్వరం, శ్రీవాణ్యం తిరువెంకాడు, గయ, త్రివేణి సంగమంతో సరిసమానమైన పవిత్ర స్థలంగా ఖ్యాతి చెందింది.

పితృదోషాలు నుంచి విముక్తి

ఎవరైతే తమ పూర్వీకులకు పితృ కార్యక్రమాలు నిర్వహించలేక ఎన్నో బాధలతో ఇబ్బంది పడుతుంటారో వారు ఈ ఆలయాన్ని దర్శించి పెద్దలకు తర్పణాలు వదలటం ద్వారా ఆ దోషాల నుంచి విముక్తి పొందగలరు.

నరముఖ బాల గణపతి ప్రత్యేకత

అంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే ఇక్కడ నర ముఖంతో ఉన్న గణపతి బాల గణపతిగా పూజలందుకుంటున్నాడు. గర్భాలయంలో గణపతి తొండం లేకుండా బాలగణపతి రూపంలో మనిషి ముఖంతో వెలసి ఉండడం విశేషం. ఇలాంటి ఆలయం చాలా అరుదుగా ఉంటుంది. దీన్నే ఆది వినాయక ఆలయం అని కూడా పిలుస్తారు.

ఇతర ఉపాలయాలు

తిలతర్పణపురి క్షేత్రంలో నరముఖ గణపతి తో పాటు పరమేశ్వరుడిని, స్వర్ణవల్లి దేవిని, సరస్వతి దేవిని కూడా దర్శించుకోవచ్చు.

అగస్త్యుడు పూజించే గణపతి

ప్రతి మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే సంకటహర చతుర్థి రోజు అగస్త్య మహర్షి స్వయంగా ఆది వినాయకుడిని పూజిస్తారని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ నరముఖ గణపతిని పూజించడం వల్ల విద్యార్థులకు బుద్ధి బలం పెరుగుతుందని, అఖండ విజయాలు సాధిస్తారని నమ్మకం. అంతేకాదు నరముఖ గణపతి దర్శనంతో కుటుంబ సంబంధాలు బలపడతాయని, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

తిలతర్పణపురి నరముఖ గణపతి ఆలయం తమిళనాడులోని కూతనూరు సరస్వతీ ఆలయానికి 3 కి. మీల దూరంలోను, తిరునల్లార్ శని భగవానుని ఆలయానికి 25కి.మీ ల దూరంలోను వెలసి ఉంది.


సిద్ధి బుద్ధిని ప్రసాదిస్తున్న ఈ నరముఖ గణపతి ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃఅంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం .

# పార్వతీదేవి ప్రతిష్టించిన మహా గణపతి- శని దోషాలు తొలగించే కమండల ఆలయ గురించి తెలుసా?





దక్షిణ భారతంలో వినాయకుని ఆలయాలు అనేకం ఉన్నాయి. తమిళనాట పిళ్ళయార్ గా పూజలందుకునే గణనాథుడు కర్ణాటకలో అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలసి ఉన్నాడు. ప్రతి దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది. ముఖ్యంగా పురాణ ప్రధానమైన దేవాలయాలే ఇందులో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలో అతి ప్రాచీనమైన ఓ గణపతి ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## వేల చరిత్ర కలిగిన కమండల గణపతి దేవాలయం

కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లా, కొప్ప తాలూకా కేసవే గ్రామంలో వెయ్యి సంవత్సరాల పురాతనమైన కమండల గణపతి దేవాలయం వెలసి ఉంది. దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ప్రశాంతమైన వాతావరణంలో ఈ ఆలయం కొలువై ఉంది. సాక్షాత్తు పార్వతీదేవి ఇక్కడ వినాయకుని ప్రతిష్టించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

## ఆలయ స్థల పురాణం

కమండల గణపతి క్షేత్రం గర్భాలయంలో గణపతి విగ్రహం విశిష్టంగా ఉంటుంది. యోగముద్రలో కుర్చొన్న రీతిలో ఇక్కడ గణపతి విగ్రహం ఉండటం విశేషం. పూర్వం ఒకసారి పార్వతీదేవి శని దేవుని నుంచి తప్పించుకోవడానికి భూమిపైకి వచ్చి మైగవధే వద్ద వినాయకుని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. పార్వతీదేవి స్వయంగా ప్రతిష్టించడం వల్ల, ఇక్కడి వినాయకుడిని దర్శించుకుంటే భక్తులకు శని దోషాలు తొలగిపోతాయని, పాపాలు నశిస్తాయని విశ్వాసం.

## కమండల తీర్థం

ఆలయ ప్రాంగణంలో ఉన్న పుష్కరిణిని కమండల తీర్థం అని అంటారు. ఈ పుష్కరిణిలోని ఏడాదిలో 365 రోజులూ నీరు చేరుతూనే ఉంటుంది. ఈ తీర్థం వెనక ఒక ఆసక్తి గొలిపే కథనం కూడా ఉంది. అదేంటో చూద్దాం.

## బ్రహ్మదేవుడు సృష్టించిన కమండల తీర్థం

పార్వతి దేవి ఇక్కడ తపస్సు చేయడానికి ముందు విఘ్నాలు రాకుండా గణనాథుని ప్రతిష్టించడానికి సిద్ధమవుతోంది. అయితే ఆ సమయంలో అక్కడ పూజాదికాలకు అవసరమైన నీరు లభించదు. అప్పుడు పార్వతీదేవి బ్రహ్మదేవుని ప్రార్థిస్తుంది. పార్వతీదేవి ప్రార్థనకు సంతసించిన బ్రహ్మదేవుడు ఇక్కడ భూమిలోకి బాణం వేసి నీటిని సృష్టించాడు. తామర పువ్వు ఆకారంలో బ్రహ్మ బాణంతో ఏర్పడిన పవిత్ర తీర్థం ఆనాటి నుంచి నిరంతరాయంగా ఇప్పటికీ అదే ఆకారంలో ప్రవహిస్తూ ఉండడం విశేషం. బ్రాహ్మీ నది పుట్టుక కూడా ఇక్కడి నుంచే మొదలైందని చెబుతారు.

## కమండల తీర్థం పేరు ఇలా వచ్చింది.

పార్వతీదేవి తపస్సుకు మెచ్చి బ్రహ్మ దేవుడు తన కమండలంలోని పవిత్ర జలాన్ని పార్వతీదేవి తపస్సుకు మెచ్చి చల్లగా, అదే ఈ కమండల తీర్థంగా మారిందని మరో కథనం ద్వారా తెలుస్తోంది. ఈ పుష్కరిణి కమలం ఆకారంలో ఉంటుంది.

## యోగముద్రలో వెలసిన కమండల గణపతి

గర్భాలయంలో యోగముద్రలో దర్శనమిచ్చే గణపతిని దర్శించుకోవడం సకల శుభకరమని విశ్వాసం. వర్షాకాలంలో కమండల పుష్కరిణిలోని నీరు గణపతి పాదాలను స్పృశిస్తాయని అంటారు. అందుకే ఈ గణపతిని కమండల గణపతి అని అంటారు. ఆ సమయంలో గణపతిని దర్శించుకొంటే చేసిన సకల పాపాలు పోతాయని చెబుతారు.

## కమండల తీర్థ మహత్యం

బ్రహ్మచే సృష్టించబడిన కమండల తీర్థానికి ఎంతో మహత్యం ఉంది. కమండల తీర్థ పుష్కరిణిలో ఏడాదిలో 365 రోజులు నీరు చేరుతూనే ఉంటుంది. ఈ తీర్థంలో స్నానం చేస్తే ం నుంచి విముక్తి లభిస్తుందని అంటారు.

## జ్ఞానవృద్ధి కలిగించే పుష్కరిణి తీర్థం

విద్యార్థులు కమండల తీర్థ పుష్కరిణి నీటిని త్రాగితే చదువులో ముందుంటారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని అంటారు. అంతేకాదు ఈ తీర్థాన్ని సేవిస్తే సంగీతం, కవిత్వం, రచన వ్యాసంగం వంటి కళల్లో కూడా నిష్ణాతులు అవుతారని స్థానికులు చెబుతారు.

## విల్లుకడితే కోరికలు తీరుతాయి

కమండల గణపతి ఆలయంలో యోగ ముద్రలో ఉన్న గణనాథుని దర్శించి, సేవించి భక్తితో విల్లు కడితే కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వాసం. ఈ ఆలయానికి 18 కి.మీ. దూరంగా ఉన్న మృగవధేలో పార్వతీదేవి స్నానం చేసినట్లుగా చెబుతారు. అందుకే ఈ క్షేత్రాన్ని దర్శించడానికి వచ్చే భక్తులు మృగవధే ప్రదేశానికి వెళ్లి అక్కడ ప్రశాంతమైన వాతావరణంలో కొంతసేపు ధ్యానం చేసుకోవడం వలన మనశ్శాంతి పొందుతారు.

## పూజోత్సవాలు

కమండల గణపతి ఆలయంలో ప్రతిరోజూ ఉదయాన్నే గణపతికి అభిషేకం, అర్చనలు జరుగుతాయి. అయితే ఆలయ సంప్రదాయం ప్రకారం ఇక్కడ ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ప్రత్యేక పూజలు జరుగుతాయి, ఆ తర్వాత ఆలయాన్ని మూసి వేస్తారు. ఇక పర్వదినాల్లో, గణేష్ నవరాత్రులు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.

## ఎలా చేరుకోవాలి?

కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నుంచి 359 కిలోమీటర్ల దూరంలో, చిక్ మగళూరు జిల్లాలోని కొప్ప బస్టాండ్ నుంచి కేవలం 4 కిలోమీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంటుంది. కమండల గణపతి దర్శనంతో శని దోషాలు తొలగుతాయని, కమండల తీర్థంతో విద్యార్థులకు జ్ఞానవృద్ధి కలుగుతుందని విశ్వాసం.మనం కూడా కమండల గణపతిని దర్శించి సకల దోషాలు తొలిగించుకుని జ్ఞానమనే ఐశ్వర్యాన్ని పొందుదాం.

# మటన్ ప్రియులకు అలర్ట్.. మాంసంలోని ఆ భాగాలను తింటే గుండె జబ్బులు తప్పవు.. వైద్యుల షాకింగ్ నివేదిక!



మటన్ ప్రియులు పొరపాటున ఈ పార్ట్ తిన్నారో... ఈ జబ్బుల ముప్పు

అంతర్జాతీయ వైద్య సంస్థ అయిన క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నివేదికల ప్రకారం... మటన్‌లోని అన్ని భాగాలలో ఒకే పరిమాణంలో కొవ్వు ఉండదు. మనం కొనుగోలు చేసే భాగాలను బట్టి అందులోని కేలరీలు , సంతృప్త కొవ్వుల శాతం మారుతుంటుంది. చెడు ముక్కలను ఎంచుకోవడం వల్ల అది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను విపరీతంగా పెంచుతుంది. కాబట్టి మటన్ తినేముందు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ భాగంలో కొవ్వు , కేలరీలు ఎక్కువగా ఉంటాయి? మాంసాహార ప్రియులు ఎక్కువగా ఇష్టపడే మటన్‌లోని రొమ్ము (దీతీమ్ఖర్), పక్కటెముకలు (=అఎం) , మెడ (చీవఎన) భాగాలలో కొవ్వు , కేలరీలు అత్యధిక పరిమాణంలో ఉంటాయి. ఈ భాగాలు వండిన తర్వాత తినడానికి చాలా జ్యూసీగా, మృదువుగా , ఎంతో రుచికరంగా ఉన్నప్పటికీ, వీటిలో ఉండే అధిక కొవ్వు పదార్థాలు శరీరంలో ఎల్‌డీఎల్ (నాణూ -- చెడు కొలెస్ట్రాల్) స్థాయిలను చాలా వేగంగా పెంచుతాయి. కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు ఈ భాగాలకు దూరంగా ఉండటం మంచిది.ఏ భాగాలు ఆరోగ్యకరమైనవి? మీరు తక్కువ కొవ్వు , ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకుంటే మటన్ కొనేటప్పుడు సరైన భాగాలను ఎంచుకోవాలి. మేక వీపు భాగం, కాలు లేదా తొడ మాంసంలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని 'లీన్ మీట్' అంటారు. మీరు బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నా లేదా కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతున్నా కూడా ఈ తొడ లేదా కాలు భాగంలోని ముక్కలను ఎంచుకుని తినడం అత్యంత సురక్షితమైన మార్గం.

గుండెపోటు ప్రమాదం మటన్‌ను పరిమితికి మించి ఎక్కువగా తినడం వల్ల శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది. మటన్‌లోని సంతృప్త కొవ్వులు రక్తనాళాల లోపలి పొరలలో (నాతీవతీఅవం) కొవ్వు గడ్డలుగా పేరుకుపోయేలా చేస్తాయి. దీనివల్ల కాలక్రమేణా రక్త ప్రసరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి, అధిక రక్తపోటు, గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది.

యూరిక్ యాసిడ్ , కీళ్ల నొప్పులు మటన్‌లో 'ప్యూరిన్లు' అనే రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణం అయినప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారతాయి.

# పవర్‌ఫుల్ శివక్షేత్రం- ఒక్కసారి పూజ చేస్తే రాహు, కేతువులు దోషాలు పోవడం- సంతానం కలగడం ఖాయం!




: కుటుంబంలో సంతానోత్పత్తికి, వంశవృద్ధికి కలిగే ఆటంకాలను సమూలంగా తొలగించే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రం తిరుపాంబురమ్. రాహువు, కేతువు అనే ఇద్దరు నాగరాజులు ఒకే శరీరంగా కలిసి, పరమశివుని గురించి తపస్సు చేసి శాపవిమోచనం పొందిన మహా శక్తివంతమైన క్షేత్రం తిరుపాంబురమ్! ఈ మహిమాన్వితమైన క్షేత్ర విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయం ఎక్కడుంది?

తమిళనాడులోని తిరువారూర్ జిల్లాలో ఉన్న తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయం నాగదోష నివారణకు, వంశవృద్ధికి అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రాన్నే శ్రీ శేషపురీశ్వర దేవాలయం అని కూడా అంటారు. ఈ క్షేత్రంలో రాహువు, కేతువు వేర్వేరుగా కాకుండా ఒకే శరీరంగా కలిసి పరమశివుడిని పూజిస్తున్న రూపంలో దర్శనమివ్వడం విశేషం. పౌరాణిక ప్రాశస్త్యం కలిగిన ఈ క్షేత్రం గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

## స్థల పురాణం - పౌరాణిక నేపథ్యం

ఒకసారి వినాయకుడు తన తండ్రియైన పరమశివుడిని పూజిస్తుండగా, శివుని మెడలో ఆభరణంగా వెలసి ఉన్న నాగరాజు ఆ పూజ తనకే జరుగుతోందని గర్వపడింది. నాగరాజు ఆలోచనను గ్రహించిన శివుడు ఆగ్రహించి, భూలోకంలోని సర్పాలన్నీ తమ శక్తులను కోల్పోయేలా శపించాడు.

## నాగదోష విముక్తి

అప్పుడు శాపవిమోచనం కోసం ఆదిశేషుడు, రాహు-కేతువులు, ఇతర ముఖ్య సర్పాలు మహాశివరాత్రి రోజున భూలోకానికి వచ్చాయి. అవి ఒకే రోజున నాలుగు ప్రసిద్ధ నాగక్షేత్రాలను దర్శించాయి. ఈ నాగశ్రేష్ఠాలన్నీ ఉదయం కుంభకోణం నాగేశ్వర ఆలయాన్ని, మధ్యాహ్నం తిరునాగేశ్వరం నాగనాథస్వామి ఆలయాన్ని, సాయంత్రం తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయాన్ని దర్శించగా, చివరకు తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయంలో వీరికి శాపవిమోచనం కలిగి శక్తులు తిరిగి వచ్చాయని పురాణం వచనం. అటు తర్వాత ఆ నాగులన్నీ రాత్రి నాగూరు నాగనాథ స్వామి ఆలయాన్ని కూడా సందర్శించి వెనుతిరిగాయంట!

## రాహు-కేతు ఏక శరీర దర్శనం

సాధారణంగా ఇతర ఆలయాలలో వెలసిన నవగ్రహాల్లో రాహువు, కేతువు విడివిడిగా దర్శనమిస్తారు. కానీ తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయంలో రాహుకేతువులు ఇద్దరు ఒకే శరీరంగా కలిసి శివుడిని పూజిస్తున్న రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. అందువల్ల జాతకంలో ఉండే ఎంతటి తీవ్రమైన నాగదోషాలైనా ఇక్కడికి వచ్చి పూజిస్తే తొలగిపోతాయని నమ్ముతారు.

## వంశవృద్ధిని ప్రసాదించే నాగ పూజ

ఎవరి ఇంట్లో అయినా, వంశంలో అయినా వంశం ముందుకు సాగక పోవడానికి రాహు-కేతు దోషాలు లేదా నాగదోషాలు కారణమైతే, ఈ క్షేత్రానికి వచ్చి 'నాగదోష నివారణ పూజ' చేయడం వల్ల అత్యుత్తమ ఫలితాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

## సర్పాల శరణాలయం

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఈనాటికీ పాములు యథేచ్ఛగా తిరుగుతుంటాయి. కానీ అవి ఎవరికీ హాని కలిగించవు. ఒకవేళ పొరపాటున మనం అత్యుత్సాహంతో ఆ పాములకు ఇబ్బంది కలిగించడానికి ప్రయత్నిస్తే వాటి ఆత్మరక్షణ కోసం అవి కరిచినా ఆ విషం శరీరానికి ఎక్కక పోవడం ఇక్కడి విస్తుగొలిపే ఆధ్యాత్మిక వింత.

## పూజా ఫలం

మనశ్శాంతి, వివాహ అడ్డంకులు తొలగిపోవడం, పుత్ర భాగ్యం, సంతాన ప్రాప్తి, వంశాభివృద్ధి కోరుకునే వారు తప్పక దర్శించాల్సిన అతి ముఖ్యమైన క్షేత్రం ఇది. ఒక్కసారి ఈ క్షేత్రాన్ని దర్శించి నాగదోష నివారణ పూజలు జరిపిస్తే అన్ని అడ్డంకులు తొలగిపోయి, ఆ తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని అనుగ్రహంతో వంశం పచ్చగా వర్ధిల్లుతుంది.సంతాన సౌభాగ్యం కలుగుతుంది.

కుబుసం విడిచే నాగులు

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయంలోని శివలింగం సన్నిధిలో కానీ, అమ్మవారి సన్నిధిలో కానీ వారానికి కనీసం మూడు సార్లు పాములు తమ కుబుసాన్ని వదిలి వెళ్తుంటాయి.

## ఆలయ ప్రాంగణం సువాసన భరితం

ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారాల్లో ఆలయ ప్రాంగణమంతా మల్లెపూలు లేదా మొగలి పువ్వుల సువాసనలతో పరిమళభరితంగా మారుతుంది. ఈ సమయంలో అదృశ్య రూపంలో సర్పాలు వచ్చి స్వామిని పూజిస్తాయని భక్తుల విశ్వాసం.

## ఆలయ విశేషాలు

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని క్షేత్రంలో గర్భాలయంలో శివుడు స్వయంభూ లింగంగా శ్రీ పాంబురేశ్వరుడు, శేషపురీశ్వరుడు అనే పేరుతో కొలువై ఉన్నాడు. ఇక్కడ పార్వతి దేవి శ్రీ వండార్ పూంగుజలి అమ్మన్, భ్రమరాంబిక దేవిగా దర్శనమిస్తుంది.

## పవిత్ర తీర్థం - దేవతావృక్షం

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఆదిశేష తీర్థం పేరుతో పవిత్ర కోనేరు ఉంది. ఈ కోనేరులో స్నానం చేసినా, నీటిని శిరస్సున చల్లుకున్నా సర్పభయం ఉండదని విశ్వాసం. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్నజమ్మి చెట్టును ఆలయ వృక్షమని, వన్ని వృక్షం అని పిలుస్తారు.

## ఎలా చేరుకోవాలి?

కుంభకోణం నుంచి కారైకాల్ చేరుకునే రోడ్డు మార్గంలో తిరుపాంబురమ్ క్షేత్రం వెలసి ఉంది. కుంభకోణం నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవడానికి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి. నాగదోషాలు, కాలసర్ప దోషాలు తొలగించే అత్యంత శక్తివంతమైన ఈ క్షేత్రాన్ని మనం కూడా సందర్శించి దోషాల నుంచి విముక్తి పొందుదాం. ఓం శ్రీ నాగనాథాయ నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తిరిగి జట్టులోకి వచ్చిన కమిన్స్, హేజిల్‌వుడ్, లైయాన్

**• బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన**



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా.. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. వచ్చే నెలలో జరగనున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకున్న జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయాన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ 2025-27లో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో ఆ జట్టు సీనియర్లు పునరాగమనం చేయనున్నారు. గాయాల కారణంగా సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లైయాన్ బంగ్లా సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రస్తుతానికి 13 మందితో స్క్వాడ్‌ను ఎంపిక చేశామని, అవసరాన్ని బట్టి మార్పులు చేస్తామని, అందుకోసం తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా, ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు విజయాలు, ఒక ఓటమితో, 87.50 విజయ శాతంతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి.. అగ్రపీఠాన్ని మరింత పదిలం చేసుకోవాలని ఆ జట్టు భావిస్తోంది. ఆస్ట్రేలియా వచ్చే 8 నెలల వ్యవధిలో 14 టెస్టులు ఆడనుంది. ఇందులో భారత్ వేదికగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కూడా జరగనుంది. మరోవైపు బంగ్లాదేశ్ జట్టు 18 ఏళ్ల తర్వాత టెస్ట్‌లు ఆడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్తోంది. ఆగస్టు 13 నుంచి ఆగస్టు 26 వరకు ఇరుజట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది.బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు: ప్యాట్‌పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కేరీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జేక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్

# కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై విమర్శలు

**• టీమిండియాపై మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ ఆగ్రహం**



లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై భారత మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో 388 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2తో కోల్పోయింది. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆయన.. రాహుల్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చడంపై ప్రశ్నలు లేవనెత్తారు. “అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఎవరైనా కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో పంపుతారా? క్లిష్టమైన పరిస్థితుల్లో లక్ష్య ఛేదనలో అతడు జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు కదా. రాహుల్ నంబర్ 6 లేదా 7 స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడా? ఇది చాలా అన్యాయం. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా ఏదో ఆందోళనలో ఉన్నట్లుగా అనిపించింది” అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీల విషయంలో ఎలాగైతే తప్పులు చేశారో ఇప్పుడు కేఎల్ రాహుల్ విషయంలోనూ అలాగే చేస్తున్నారు. ఒకవేళ లార్డ్స్ వన్డేలో కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే 2023 ప్రపంచకప్ మాదిరిగా విరాట్ కోహ్లీకి తోడుగా నిలిచేవాడు. రాహుల్ వేగంగా పరుగులు రాబడతాడు. కానీ, మ్యాచ్ దాదాపు ముగిసిపోయిన తర్వాత అతడిని బ్యాటింగ్‌కు పంపారు. ఓవర్‌కు 15 పరుగులు అవసరమైనప్పుడు అక్షర్ పటేల్‌తో కలిసి రాహుల్ మ్యాచ్‌ను గెలిపిస్తాడా?” అని శ్రీకాంత్ ప్రశ్నించారు. కాగా భారత్ స్కోరు 304/4 వద్ద ఉన్నప్పుడు రాహుల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అప్పటికి ఓవర్‌కు దాదాపు 15 పరుగులు అవసరమయ్యాయి. ఈ సమయంలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ ఔట్ అయ్యాడు. 12 బంతుల్లో 8 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ వన్డే సిరీస్‌లో రాహుల్ కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడారు. తొలి వన్డేలో ఒక పరుగు చేసిన అతడు, లార్డ్స్‌లో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో 12 పరుగులు చేశారు. గాయం కారణంగా రెండో వన్డేకు దూరమయ్యాడు.

# యూకే పిచ్‌లు సవాల్ విసురుతాయి

**అందుకే అక్కడ మేం ఓడిపోయాం**

**భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ**



భారత క్రికెట్ జట్టులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విదేశీ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు అభిమానుల నుంచి భారీ అంచనాలు ఉంటాయని చెప్పాడు. ఇదే సమయంలో జట్టు యాజమాన్యం నుంచి బాధ్యతలు ఉంటాయని తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో వాతావరణం, పిచ్ పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయని తిలక్ అభిప్రాయపడ్డాడు. కాగా గత రెండేళ్లలో అంటే టీ20 ప్రపంచకప్ 2024 జరిగిన తర్వాత, భారత జట్టు ఆడిన మ్యాచ్‌లలో మెజారిటీ ఆసియా ఖండంలోనే జరిగాయి. ఈ పరిస్థితుల్లో స్వదేశీ పిచ్‌లతో పాటు ఉపఖండంలోని అనుకూలమైన మైదానాల్లో ఎక్కువగా ఆడిన తర్వాత, నేరుగా విదేశీ పరిస్థితులకు మారి అక్కడ ఆడటం సవాల్‌తో కూడుకున్న విషయమని తిలక్ వర్మ అన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో బంతి అనూహ్యంగా స్వింగ్ అవ్వడం, సీమ్ కావడం వల్ల బ్యాటర్లు తమ శైలిని మార్చుకోవాల్సి వస్తుందని అతడు వెల్లడించాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ జట్టును తిలక్ వర్మ ప్రశంసించాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ ఎంత అత్యుత్తమమైన జట్టో అందరం చూశామని అతడు గుర్తు చేశాడు. అంతటి పటిష్టమైన జట్టును, వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం సవాల్ విసురుతుందని వివరించాడు. విదేశీ వేదికలపై అగ్రశ్రేణి జట్లతో ఆడేటప్పుడు దక్కే అనుభవం యువ ఆటగాళ్లకు భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని.. సవాళ్లను ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత యువ జట్టుకు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ పర్యటన ద్వారా మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవాలని చూస్తున్నాడు. విదేశీ పర్యటనలలో ఎదురైన ఓటములు, కష్టమైన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని.. మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ చేతిలో 0-2, ఇంగ్లాండ్ చేతిలో 0-4 తేడాతో భారత్.. టీ20 సిరీస్‌లలో



# వైభవ్ ఆటగాడిని చూడలేదు

**• సూర్యవంశీపై హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు**

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైభవ్ లాంటి ఆటగాడిని తాను ఇప్పటివరకు చూడలేదని కొనియాడాడు. వైభవ్ అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడని, గతంలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అందుకుంటున్నాడని కితాబిచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన వైభవ్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. గురువారం హరారే వేదికగా జరిగే మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో జియోస్టార్ షోలో మాట్లాడిన హర్భజన్ సింగ్.. వైభవ్ సూర్యవంశీ ఫియర్‌లెస్ బ్యాటింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఆడుతున్నట్లు గతంలో ఎవరూ ఆడలేదు. అతను అసాధారణ నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఇలాంటి ఆటగాడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. ఒకప్పటి యువతకు.. ఇప్పటి కుర్రాళ్లకు మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం మీడియా, సోషల్ మీడియా. అప్పట్లో కూడా ఇలాంటి ఆటగాళ్లు ఉన్నారేమో. కానీ ఈ రోజుల్లో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా వెలుగులోకి వస్తున్నారు.ఫియర్‌లెస్ మనస్తత్వం, తమకు నచ్చే విధంగా ఆడే ఆటగాళ్లను జనాలు అంగీకరించడమే ఆటలో వచ్చిన అతి పెద్ద మార్పు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను కూడా హర్భజన్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్న సమయంలో వైభవ్ సూర్యవంశీని తొలి బంతిని ఎలా ఆడుతావు? అని అడిగాడు. దానికి వైభవ్.. అది నా జోన్‌లో ఉంటే సిక్స్ బాదుతానని బదులిచ్చాడు. అన్నట్లుగానే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో తొలి బంతినే సిక్స్ బాది తన ఐపీఎల్ కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాడు. ఇది వైభవ్ ఫియర్‌లెస్ మనస్తత్వాన్ని తెలియజేస్తోంది'అని తెలిపాడు. తన కెరీర్‌లో సచిన్ టెండూల్కర్ ఇచ్చిన సలహాను ఎప్పటికీ మర్చిపోనని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు. 'క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నాకు ఇచ్చిన సలహాను నేను ఎప్పటికీ మర్చిపోను.'నీ క్రికెట్ ప్రయాణంలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి. ఎన్నో విషయాలు నీ దారిలోకి వస్తాయి. కానీ ఎటువైపు నీ మనసును మళ్లించకుండా ఆటపై మాత్రమే దృష్టిని పెట్టాలి. ఇలా కొనసాగితేనే ఈ ప్రపంచంలో నిన్ను ఎవరూ ఆపలేరు. నువ్వు ఏది అవ్వాలనుకున్నా.. ఏది చేయాలనుకున్నా.. నువ్వు సరైన మార్గంలో నడిస్తేనే.. అన్ని రకాల గౌరవం, కీర్తిని పొందుతావు.'అని సచిన్ పాజీ నాకు చెప్పాడు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. ఇదే సలహాను వైభవ్ సూర్యవంశీతో పాటు ఈ తరం యువ ఆటగాళ్లకు ఇవ్వాలనుకుంటున్నాను. 'ఆటపైనే ఫోకస్ పెట్టాలి. ఆట కంటే మనం పెద్ద కాదనే విషయాన్ని గ్రహించాలి. ఈ ఆట వల్లే మనం ఈ స్థాయికి వచ్చామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నీ వైఖరి సరిగ్గా లేకపోతే.. ఈ ఆట ఏంత ఇచ్చిందో అంతే వేగంగా వెనక్కి తీసుకుంటుంది.'అని హర్భజన్ సింగ్ హెచ్చరించాడు.

# నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు

**• 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్స్**




**గ్లాస్గో (స్కాట్లాండ్) :** స్కాట్లాండ్‌లోని పోర్ట్‌నగరం కామన్‌వెల్త్ క్రీడలకు స్పోర్ట్స్ క్యాపిటల్‌గా మారింది!. 2014లో కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన గ్లాస్గో నగరం.. 2026 క్రీడల ఆతిథ్యం నుంచి ఆస్ట్రేలియా తప్పుకోవటం మరోసారి నిర్వహణ బాధ్యతలను తీసుకుంది. ఆర్థిక సవాళ్లు, నిర్వహణ వ్యయ భారం కామన్‌వెల్త్ క్రీడలను కళ తప్పేలా చేశాయి. 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్లతో నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు ఆరంభం కానున్నాయి. బ్రిటీష్ పాలిత దేశాలు పోటీపడే ఈ క్రీడల్లో ఈసారి 74 దేశాల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. నేటి ఆరంభ వేడుకలతో పోటీలు ప్రారంభం కానుండగా.. ఆగస్టు 2న ముగింపు వేడుకలతో క్రీడలు ముగియనున్నాయి. 2022లో బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్ క్రీడల్లో 20 క్రీడాంశాలు ఉండగా.. తాజాగా గ్లాస్గోలో వాటిని 10కు కుదించారు. బాస్కెట్‌బాల్, ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, బౌల్స్, బాక్సింగ్, జూడో, నెట్‌బాల్, స్విమ్మింగ్, ట్రాక్ సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో 74 దేశాల క్రీడాకారులు పోటీపడనున్నారు. పారా విభాగంలో ఆరు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి. తొలి రోజు పోటీల్లో బౌల్స్, పారా బౌల్స్ ఈవెంట్లు జరుగనున్నాయి. గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ 125 మందితో కూడిన బలమైన జట్టును పంపిస్తోంది. ఒలింపిక్ పతక విజేతలు నీరజ్ చోప్రా, మీరాబాయి చాను వంటి మేటి అథ్లెట్లు గ్లాస్గోలో బరిలోకి దిగుతున్నారు.



# సింధు, సేన్ ముందంజ

**చాంగ్జౌ :** జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన జోష్‌లో ఉన్న స్టార్ షట్లర్ పీవీ సింధు.. చైనా ఓపెన్‌నూ విజయంతో ఆరంభించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు.. 21-14, 9-21, 21-10తో భారత్‌కే చెందిన యువ షట్లర్ ఉన్నతి హుడాను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది.పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. 22-20, 15-21, 21-14తో యుశి టనాక (జపాన్)ను చిత్తుచేశాడు. మరో పోరులో భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి.. 21-17, 5-21, 21-17తో ప్రపంచ 11వ ర్యాంకర్ అల్వి ఫర్హాన్ (ఇండోనేషియా)కు షాకిచ్చాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిల-తనీషా క్రాస్టో జంటతో పాటు మెన్స్ డబుల్స్‌లో అర్జున్-హరిహరన్ జోడీ తొలి రౌండ్‌కే ఇంటిబాట పట్టింది.

# ఇంటర్‌లోనే లవ్‌లో పడ్డ రాజమౌళి



స్టార్ డైరెక్టర్‌గా ఉన్నత శిఖరాలకి ఎదిగిన రాజమౌళి కూడా ఒకప్పుడు సాధారణ విద్యార్థే. అయితే ఆయన గతంలో చెప్పిన తన తొలి ప్రేమ జ్ఞాపకాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక పాత ఇంటర్వ్యూలో రాజమౌళి తన ఇంటర్ రోజుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో తన క్లాస్‌లో ఉన్న ఓ అమ్మాయిని ఎంతో ఇష్టపడినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆమెపై ఉన్న అభిమానాన్ని లేదా ప్రేమను నేరుగా చెప్పే ధైర్యం మాత్రం తనకు ఎప్పుడూ రాలేదని చెప్పారు. తనకు ఆ అమ్మాయి అంటే ఇష్టమని క్లాస్‌లోని దాదాపు అందరికీ తెలుసని, స్నేహితులు కూడా ఆ విషయంపై తనను ఆటపట్టించేవారని గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ ఏడాది మొత్తం గడిచిపోయే వరకు ఆమెతో మాట్లాడే అవకాశం రాలేదని తెలిపారు. చివరికి విద్యా సంవత్సరం ముగిసే సమయానికి ఒక్కసారి ధైర్యం చేసి ఆమెతో మాట్లాడానని చెప్పారు. తన ముందు కూర్చున్న ఆ అమ్మాయిని పేరు పెట్టి పిలుస్తూ 'ట్యూషన్ ఫీజు కట్టావా?' అని మాత్రమే అడిగానని తెలిపారు. ఆమె ఒక్కసారిగా వెనక్కి తిరిగి తన వైపు చూసిన ఆ క్షణం ఇప్పటికీ తన మదిలో నిలిచిపోయిందని, ఆ ఒక్క చూపు కోసం చాలా రోజులుగా ఎదురుచూశానని రాజమౌళి భావోద్వేగంగా చెప్పుకొచ్చారు. ఆ సంఘటన జరిగినప్పుడు రాజమౌళి ఏలూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలుస్తోంది. అనంతరం కొంతకాలం చదువుకు విరామం ఇచ్చిన ఆయన, తర్వాత ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేశారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సినీ పరిశ్రమలో స్థిరపడిన తర్వాత తమ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కుటుంబానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ రమను ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రమ ఆయన వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వృత్తిపరమైన ప్రయాణంలోనూ ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్నారు.




## రంభ ఊర్వశి మేనక నుంచి సాంగ్ విడుదల

అల్లరి నరేశ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రంభ ఊర్వశీ మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో సురభి కథానాయికగా కనిపించనున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాలోని 'నా కంటి మీద కునుకే'అంటూ సాగే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రవికుమార్ లిరిక్స్ అందించిన ఈ పాటను ధనుంజయ్ ఆలపించారు.


## స్పిరిట్ 40శాతం షూటింగ్ పూర్తి

### కీలక అప్‌డేట్ ఇచ్చిన సందీప్ వంగా




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. అకాడమీ టాపర్‌గా ఎదిగిన ఓ పోలీస్ అధికారి జీవితంలో జరిగే అనూహ్య పరిణామాలు, అతనిపై వచ్చిన ఆరోపణలు, వాటి వెనుక ఉన్న అసలు నిజం కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ సరసన బాలీవుడ్ నటి తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## సంక్రాంతి బరి నుంచి చిరు తప్పుకున్నారా ?



ఒకప్పుడు సంక్రాంతి అంటే తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద పండుగగా భావించేవారు. ఆ సీజన్‌లో సినిమా విడుదలైతే భారీ వసూళ్లు ఖాయమనే నమ్మకం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లలో ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకేసారి పలువురు స్టార్ హీరోల సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కోసం తీవ్ర పోటీ నెలకొంటోంది. ఫలితంగా స్క్రీన్లు పంచుకోవాల్సి రావడం, కలెక్షన్లు విడిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రంపై ఓ ఆసక్తికర ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదట ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని చిత్రబృందం భావించినప్పటికీ, ప్రస్తుతం ఆ నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తున్నట్లు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద గరిష్ట స్థాయిలో వసూళ్లు రావాలంటే పోటీ లేకుండా సోలోగా విడుదల చేయడం ఉత్తమమనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. సంక్రాంతి సమయంలో కనీసం రెండు లేదా మూడు పెద్ద సినిమాలు విడుదలయ్యే అవకాశాలు ఉండటంతో, కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారట. అందుకే సంక్రాంతి రేసు నుంచి తప్పుకుని సమ్మర్ లేదా మరో అనుకూలమైన ఫెస్టివల్ సీజన్‌లో సినిమాను విడుదల చేసే అంశంపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారాలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## వారానికి 4 రోజులే పనా?.. భారతదేశానికి అది సాధ్యం కాదు: నటుడు విక్రాంత్ మాస్సే

ఉత్తర యూరప్ దేశాల్లో మాదిరిగా వారానికి నాలుగు రోజులే పనిచేసే 'ఫోర్-డే వర్క్ వీక్' నమూనా ప్రస్తుతానికి భారతదేశానికి అస్సలు సరిపడదని ప్రముఖ నటుడు విక్రాంత్ మాస్సే అభిప్రాయపడ్డారు. తన రాబోయే వెబ్ సిరీస్ 'ముసాఫిర్ కేఫ్' ప్రమోషన్ల సందర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన పనివేళలు, వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై తన స్పష్టమైన అభిప్రాయాలను పంచుకున్నారు. మనది ఇంకా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, యువ ప్రతిభ కలిగిన ఈ ప్రజాస్వామ్య దేశం అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి వచ్చే 40 నుంచి 50 ఏళ్ల పాటు ఎంతో కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ముఖ్యంగా వినోద పరిశ్రమ గురించి మాట్లాడిన విక్రాంత్, సినీ నిర్మాణం అత్యంత వ్యయంతో కూడుకున్న వ్యవహారమని వ్యాఖ్యానించారు. షూటింగ్‌లో 12 గంటల షిఫ్ట్ ఉన్నప్పటికీ, నిజానికి కేవలం నాలుగు లేదా ఐదు గంటలు మాత్రమే కెమెరా ముందు పనిచేస్తామని వివరించారు. బడ్జెట్ పరిమితులు, ప్రాక్టికల్ పరిస్థితుల కారణంగా కొన్నిసార్లు 16 నుంచి 17 గంటలు కూడా పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. రుచిర్ అరుణ్ దర్శకత్వంలో మహిమా మక్వానా, వేదిక పింటోలతో కలిసి విక్రాంత్ నటించిన ప్రేమకథా చిత్రం 'ముసాఫిర్ కేఫ్' జులై 24న నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదల కానుంది. ఇందులో చందర్ పాత్రలో తన నటన కొత్త భావోద్వేగాలను ఆవిష్కరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## విజయ్ 'జన నాయగన్'పై అనిల్ రావిపూడి ఆసక్తికర వ్యాఖ్యలు

తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ నటించిన పొలిటికల్ డ్రామా 'జన నాయగన్' చిత్రంపై టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు, తమిళ సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ సినిమాపై ఆయన తన అభిప్రాయాలను పంచుకోవడంతో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు దీనిపై జోరుగా చర్చిస్తున్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'జన నాయగన్' చిత్రంపై తనకున్న అంచనాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలు ప్రేక్షకుల్లో తీవ్ర కుతూహలాన్ని పెంచుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ సినిమాపై మరో పరిశ్రమకు చెందిన ప్రముఖ దర్శకుడు ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' చిత్రమే ఈ సినిమాకు స్ఫూర్తి అని దర్శకుడు హెచ్. వినోద్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన అనిల్ రావిపూడి భగవంత్ కేసరిలోని కొన్ని సన్నివేశాలను మాత్రమే 'జన నాయగన్' కోసం తీసుకున్నారని స్పష్టం చేశారు. విజయ్ స్టార్‌డమ్‌కు తగిన రీతిలో దర్శకుడు వినోద్ ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారని ఆయన కొనియాడారు.






## నన్ను అపార్థం చేసుకున్నారు

### నాకెలాంటి సర్జరీ జరగలేదన్న బిగ్‌బి



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స, ఐసీయూ, కోలుకునే పక్రియ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలతో అమితాబ్‌కు సర్జరీ జరిగిందని అభిమానులు భావించారు. అయితే ఈ ప్రచారాలపై తాజాగా ఆయన స్వయంగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బిగ్ బీ తన బ్లాగ్‌లో శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఆయన ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారని, సర్జరీ చేయించుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పోస్టు వెనుక అసలు ఉద్దేశాన్ని అమితాబ్ వివరించారు. నాకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదు. నేను పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నాను. నా పోస్ట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన స్పష్టం చేశారు. శస్త్రచికిత్స తర్వాత ఐసీయూ నుంచి ఇంటికి వచ్చిన వ్యక్తి ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులను కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే ప్రస్తావించానని చెప్పారు. ఇటీవల జరిగిన అర్జెంటీనా?స్పెయిన్ ఫిఫా మ్యాచ్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశానని అమితాబ్ వెల్లడించారు. ఒక ఛాంపియన్ ఓడిపోయిన తర్వాత తిరిగి నిలబడటం ఎంత కష్టమో చెప్పాలనుకున్నాను. ఫిఫా ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓడిన తర్వాత మెస్సి పరిస్థితిని ఊహించుకుని ఆ పోస్ట్ రాశాను. కానీ, అది నా ఆరోగ్యానికి సంబంధించినదిగా అందరూ భావించారు అని వివరించారు. అమితాబ్ ఇచ్చిన ఈ వివరణతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com